# మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి క్షేత్రంపై ఉన్న మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సతీసమేతంగా దర్శించుకున్నారు. కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికికారు. కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం చేశారు.




నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 14, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





## అంగన్ వాడి కేంద్రాల్లో
# అరకొర సేవలే



**టీచర్లు, ఆయా పోస్టుల ఖాళీలు**

**విద్యార్థులపై తీవ్ర ప్రభావం**

**భర్తీ ప్రక్రియపై కొనసాగుతున్న తాత్సారం**

**ఖాళీల భర్తీపై నెరవేరని మంత్రి హామీ**

భువనగిరి ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు ఆరకోర సౌకర్యాల నడుమకొట్టుమిట్టాడుతున్నాయి. ఏడాదికాలంగా సిబ్బంది కొరత వేధిస్తుంది. జిల్లాలో మొత్తం 266 అంగన్వాడీ టీచర్లు, 58 ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు అందాల్సిన ప్రాథమిక సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం పంపిణీ, విద్యా కార్యక్రమాలు సక్రమంగా జరగక తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 4203 కేంద్రాలు కొనసాగుతున్నాయి.


2లో


## అక్కపై దాడి చేసిన
# తమ్ముళ్లు అరెస్టు


2లో


ముగ్గురు తమ్ముళ్లపై కేసు నమోదు




2లో


## మహిళలు అన్ని రంగాల్లో
# ముందుకు రావాలి...

**5 కోట్ల వ్యయంతో మహిళా శక్తి పెట్రోల్ పంపు నిర్మాణానికి శంకుస్థాపన : రోడ్లు, భవనాలు, సీనిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ రూరల్ ప్రభాతవార్త: నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సమన్వయంతో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతోమహిళా శక్తి పెట్రోల్ పంపు నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.




## నకిరేకల్ ప్రభుత్వ హైస్కూల్లో
# కీచకటీచర్‌కు దేహశుద్ధి

**పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపై లైంగిక వేధింపులు ఆరోపణ.. సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ**

ప్రభాతవార్త నకిరేకల్ : జడ్పీహెచ్ఎస్ నకిరేకల్ పాఠశాలలో ఒక విద్యార్థినిపై ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లం ఉపాధ్యాయుడు యొక్క అసభ్యకర ప్రవర్తన, లైంగిక వేధింపులు అని సమాచారం రావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి. నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి పంపనైనది.




2లో





2లో


## జిల్లా వ్యాప్తంగా కోర్టు ప్రాంగణాలలో
# జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త: జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది.

# అంగన్ వాడి కేంద్రాల్లో అరకొర సేవలే

### టీచర్లు, ఆయా పోస్టుల ఖాళీలు

### విద్యార్థులపై తీవ్ర ప్రభావం

### భర్తీ ప్రక్రియపై కొనసాగుతున్న తాత్సారం

### ఖాళీల భర్తీపై నెరవేరని మంత్రి హామీ

**భువనగిరి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు అరకొర సౌకర్యాల నడుమకొట్టుమిట్టాడుతున్నాయి. ఏడాదికాలంగా సిబ్బంది కొరత వేధిస్తుంది జిల్లాలో మొత్తం 266 అంగన్వాడీ టీచర్లు, 58 ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థులకు అందాల్సిన ప్రాథమిక సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, పోషకాహారం పంపిణీ, విద్యా కార్యక్రమాలు సక్రమంగా జరగక తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 4203 కేంద్రాలు కొనసాగుతున్నాయి. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 కేంద్రాలు కొనసాగుతుండగా వాటి పరిధిలో 266 టీచర్లు ,58 ఆయా పోస్టులు గత ఏడాది కాలంగా ఖాళీగా ఉన్నాయి. ఈ జిల్లాలో మొత్తం 4 ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 కేంద్రాల కొనసాగుతుండగా ప్రస్తుతం 97 టీచర్స్ పోస్టులు, 16 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే మోత్కూర్ ప్రాజెక్ట్ పరిధిలో 136 కేంద్రాలను కొనసాగుతుండగా వాటి పరిధిలో 63 టీచర్స్ ,32 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267 కేంద్రాలు కొనసాగుతుండగా వాటి పరిధిలో 50 టీచర్స్, 4 ఆయా పోస్టులు గత ఏడాదికాలంగా ఖాళీగా ఉన్నాయి. అదే ఆలేరు ప్రాజెక్టు పరిధిలో 219 కేంద్రాల కొనసాగుతుండగా వాటి పరిధిలో 56 టీచర్స్ ,6 ఆయా పోస్టులు ఏడాదికాలంగా ఖాళీగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నల్గొండ జిల్లాలో2093 కేంద్రాలు కొనసాగుతుండగా వాటి పరిధిలో 76494 చిన్నారులు, 8538 మంది గర్భిణీలు, 6595 మంది బాలింతలు నమోదు అయినట్లు, అదే సూర్యాపేట జిల్లాలో 1209 కేంద్రాలను ఉండగా వాటి పరిధిలో 47161 మంది చిన్నారులు, 5920 మంది గర్భిణీ , 3857 మంది బాధితులు నమోదయ్యారు. అదే యాదాద్రి జిల్లాలో 901 ఐసిడిఎస్ కేంద్రాలు కొనసాగుతుండగా వాటి పరిధిలో 36084 మంది చిన్నారులు, 5024 మంది గర్భిణీలు, 4392 మంది బాలింతలు నమోదు అయినట్లు ఆ శాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నల్లగొండ జిల్లా పరిధిలో 150 టీచర్ పోస్టులు, 684 ఆయా పోస్టులు గత ఏడాదికాలంగా ఖాళీగానే ఉండడంతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఆ శాఖ సిబ్బంది పడరాని ప్లాట్లుపడుతున్నారు. గత ఏడాది డిసెంబర్ 9న సాక్షాత్తు రాష్ట్ర మహిళా శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఐసిడిఎస్ కేంద్రాల్లో ఏర్పడ్డ కాలులను తక్షణమే భర్తీ చేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేసి ఏడాది గడిచిపోతున్న నేటికీ వాటిని భర్తీ చేయడానికి సంబంధిత శాఖల నుంచి అడుగులు ముందుకు పడటం లేదు. దీంతో అంగన్వాడి కేంద్రాలను సిబ్బంది కొరత వెంటాడుతున్నట్లు కనిపిస్తుంది.



#### సేవల్లో అంతరాయం..

ఒక్కో కేంద్రంలో టీచర్లు లేకపోవడం, సహాయకులు లేని పరిస్థితుల్లో ఉన్న సిబ్బందిపై పనిభారం అధికమవుతోంది. ఒక్క టీచర్‌కి 30-40 మంది చిన్నారులను చూసుకోవాల్సి రావడం వల్ల వ్యక్తిగత శ్రద్ధ పూర్తిగా లోటుపడుతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఫలితంగా పిల్లలకు సరైన పోషకాహారం అందడం, ఆరోగ్య పరీక్షలు జరగడం లాంటి అంశాలు నిరక్ష ్యం అవుతున్నాయి.

#### నియామకాల్లో ఆలస్యం..

రాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగన్వాడీ ఉద్యోగాల భర్తీకి ప్రతిపాదనలు చేసినా, నియామక ప్రక్రియ ఇంకా పూర్తి స్థాయిలో జరగకపోవడం వల్ల ఖాళీలు పెరిగిపోయాయి. వేతన సమస్యలు, నియామక విధానంలో అస్థిరత, కోర్టు కేసులు ఈ ప్రక్రియను మరింత నెమ్మదింపజేశాయి. పిల్లలపై ప్రతికూల ప్రభావం..అంగన్వాడీలు చిన్నారుల స్కూల్‌కు ముందస్తు శిక్షణకు పునాది కావాలి. అయితే ఇక్కడి లోపాల వల్ల విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో అడుగుపెట్టే సమయానికి విద్యా, సామాజిక నైపుణ్యాల్లో వెనుకబడే పరిస్థితి ఏర్పడుతోంది. పోషకాహారం పంపిణీలో లోటు కారణంగా అనీమియా, పోషక లోపాలు వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

#### పరిష్కారం కోసం సూచనలు..

తక్షణమే అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పడ్డ అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టుల భర్తీ చేపట్టాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.సాంకేతిక పరికరాలు, శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తే సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడు తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

#### అధికారుల స్పందన..

జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఖాళీల వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్టు తెలిపారు. త్వరలోనే భర్తీ ప్రక్రియ ప్రారంభమ వుతుందని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ అయిన టీచర్ల, ఆయాల పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందని ఆ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో అంగన్వాడీ వ్యవస్థలో ఖాళీలు నింపకపోతే పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం పడనుంది. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.



### మహిళలు అన్ని రంగాల్లో

# ముందుకు రావాలి...

### 5 కోట్ల వ్యయంతో మహిళా శక్తి పెట్రోల్ పంపు నిర్మాణానికి శంకుస్థాపన : రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సమన్వయంతో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతోమహిళా శక్తి పెట్రోల్ పంపు నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, 2004లో శాసనసభ్యుడిగా ఉన్న కాలంలోనే గ్రామాల వారీగా స్వయం సహాయక సంఘాలకుపదిహేను కోట్ల వరకు రుణాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు .ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం వంటి పథకాలతో మహిళల సాధికారతను చాటి చెప్పారు.ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్‌భవిష్యత్తులో విజయవంతమవుతుందని నమ్మకం వ్యక్తం చేశారు.మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, హైదరాబాద్ - నాగార్జునసాగర్ రహదారులకు చేరువ గా ఉండటం,పెట్రోల్ బంక్‌తో పాటు ఈవి ఛార్జింగ్ యూనిట్,కేఫ్ టేరియా, సూపర్ మార్కెట్ ఏర్పాటుతో ఈ ప్రాజెక్టు మరింత బల పడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోకుండావైద్యసేవలు అందిస్తున్నామని, ఏఐజీ ఆసుపత్రి జిజిహెచ్‌ను దత్తత తీసుకున్నదని, కనగల్‌లో గ్లూకోమా సెంటర్, కట్టంగూరులో మహిళల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు ఆర్థికంగా పురుషుల తో సమానంగా ఎదిగితేనే సమాజం అభివృద్ధి సాధ్యమవు తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

# కీచకటీచర్‌కు దేహశుద్ధి

**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 13 :** జడ్పీహెచ్ఎస్ నకిరేకల్ పాఠశాలలో ఒక విద్యార్థిని పై ఉపాధ్యాయుడు మామిడి శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ ఆంగ్లం ఉపాధ్యాయుడు యొక్క అసభ్యకర ప్రవర్తన, లైంగిక వేధింపులు అని సమాచారం రావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరిపి. నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి పంపనైనది. మీడియా ద్వారా వచ్చిన విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి సదరు ఉపాధ్యాయుని సస్పెండ్ చేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయనైనది. తదుపరి విచారణ జరిపి ప్రభుత్వ నిబంధన ల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## అక్కపై దాడి చేసిన తమ్ముళ్లు అరెస్టు

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** సొంత అక్క, ఆమె కుమారుడిపై దాడి చేసిన ముగ్గురు తమ్ముళ్లపై కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనీ వెల్దేవి గ్రామానికి చెందిన ఉడుగు జయమ్మకు తల్లిగారి గ్రామం ఆజీంపేటలో కలిగిన తన సొంత ఇల్లును ఆమె అవసరాల కొరకు విక్రయించింది. ఇంటి అమ్మక విషయముపై ఆమె తమ్ముడు ఇటికాల పరశురాములతో తగాదా నడుస్తోంది. జయమ్మ తల్లిని చూడడానికి శుక్రవారం మధ్యాహ్నం ఆమె కుమారుడు స్వామి తో కలిసి తల్లి ఇంటికి వద్దకు వెళ్ళింది. ఈ క్రమంలో తల్లి ఇంటి వద్ద లేకపోవడంతో తమ్ముడు ఇటికాల పరశురాములు ఇంటికి వెళ్ళింది దీంతో తమ్ముడు ఆమెతో ఘర్షణకు దిగాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న వారి బాబాయిల కుమారులు ఇటికాల కుమార్, ఇటికాల శ్రీను ఆమెను మహిళా అని చూడకుండా అసభ్యంగా ప్రవర్తిస్తూ కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారు. అడ్డుకోబోయిన ఆమె కుమారుడు పైన కూడా దాడి చేశారు. చుట్టుపక్కల వారు అడ్డుకొని వారిని విడిపించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి రామన్నపేట జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టగా నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు. వీరిని నల్గొండ జిల్లా జైలుకు తరలించారు.

### జిల్లా వ్యాప్తంగా కోర్టు ప్రాంగణాలలో

# జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లోక్ అదాలత్ లో 71 సివిల్, 15921 క్రిమినల్, 96 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 బాంక్ కేసులు, 73 సైబర్ క్రైమ్ కేసులు, 35 - ట్రాన్స్కో, 10446 ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం - 26692 (పెండింగ్ మరియు ప్రిలిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.5,00,95,000/ నష్టపరిహారం ఇప్పించగా, రూ. 3283184/ బాంక్ కేసులలో రుణపరిహారం ఇప్పించడం, సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 451245/ యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎం. నాగరాజు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి పి.పురుషోత్తం రావు, మరియు ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంత రెడ్డి, మంద నగేష్, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.



### రైతులకు అందని యూరియా

# ఇంకా ఎన్నాళ్లు ఈ బాధలు

### యూరియా కష్టాలు, క్యూలో ఉన్న అందని యూరియా, క్యూలో నిలబడిన మహిళలు.. నిరుత్సాహంతో వెనుతిరిగిన రైతులు

**చందంపేట ప్రభాతవార్త సెప్టెంబర్ 13** చందంపేట మండల పోలేపల్లి లో పి ఎస్ ఎస్ వద్ద రైతులు బారులు కట్టి నిలబడ్డారు. సాగు పనులు ఊపొందుకున్న వేళ అన్నదాతలకు ఎరువు కష్టాలు తప్పడం లేదు. మండలంలోని సరిపడా యూరియా నిల్వ లు ఆయకట్టు రైతాంగం అష్ట కష్టాలు పడుతున్నారు. మండలంలోని చిత్రియాల వ్యవసాయ సహకార సంఘం కార్యానికి 20 టన్నుల (444) బస్తాలు యూరియా వచ్చిందన్నారు. సమాచారం తెలుసుకున్న వివిధ గ్రామాల రైతులు మహిళలు 6 గంటల ఉదయం నుంచి పిఎసిఎస్ వద్ద యూరియా కోసం ఎగబడ్డారు. ఎక్కువమంది రైతులు రావడంతో యూరియా సిబ్బంది చందంపేట ఎస్సై కు సమాచారాన్ని అందించారు. పోలీస్ సిబ్బందితో అక్కడి చేరుకుని రైతులను, మహిళలను వరుస క్రమంలో నిలబెట్టి యూరియా ఒక్కొక్క రైతుకు తక్కువ ఉండడంతో రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు. అయినా సరిపడా లేకపోవడంతో చాలామంది రైతులు నీరు ఉత్సాహంతో వెనుతిరి గారు.



# కేసులను రాజీ చేసుకోవడం.. ఇరుపక్షాల విజయమే..

హుజూర్ నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 13 ,ప్రభాతవార్త

ఒక స్థిరాస్తి వివాదంలో కేసు దాఖలు చేసిన వ్యక్తి చనిపోయి ,అతని వారసులు రికార్డులలో కొచ్చి ,వారు చనిపోయి వారి వారసులు రికార్డులలోకి వచ్చినా కేసులు పరిష్కారానికి నోచుకోకపోవడం బాధాకరమని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ విచారణ వ్యక్తం చేశారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. చిన్న కారణంతో ఏర్పడిన వివాదం భార్యాభర్తల విడాకులకు దారి తీయడం ,వారి కుటుంబం విచ్ఛిన్నం కావడం, తన ఉద్యోగ నిర్వహణలో స్వయంగా చూశాను అన్నారు. ఇంత చిన్న విషయాన్ని రాద్ధాంతం చేసి కుటుంబ విలువలను కాల రాసి పిల్లల భవిష్యత్తును నాశనం చేసి బేసిజాలకు పోవడం అత్యంత దారుణం అన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరుపక్షాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా మాట్లాడుతూ రాజీ అయిన కేసులలో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షి దారులకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ లో 396 క్రిమినల్ కేసులు,35సివిల్ కేసులు రాజీ అయ్యాయి. వివిధ కేసులలో తమ నేరాలను అంగీకరించిన ముద్దాయిలకు న్యాయమూర్తులు 7,94,000 రూపాయల జరిమానాలు విధించి అట్టి జరిమానా పైకాన్ని ప్రభుత్వ



ఖజానాకు జమ చేయాలని ఆదేశించారు. బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిలను కక్షిదారులు 1,60,000 రూపాయలను వివిధ బ్యాంకులకు జమ చేశారు. రోడ్డు ప్రమాద కేసులలో నష్టపోయిన బాధితులకు33, 34,000రూపాయలను వివిధ బీమా కంపెనీలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాసరావు, ఉదారి యాదగిరి, జక్కుల వీరయ్య, ధూళిపాల శ్రీనివాసరావు, ఏజీపి రేణుకా దేవి, రవికుమార్, దీపిక, ప్రదీప్తి, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, లోక్ అదాలత్ సభ్యులు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలకు మాతృమూర్తి భౌతిక కాయం అందజేయడం హర్షణీయం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ మరణించడం కుటుంబానికి తీరనిలోటని, తన మాతృమూర్తి భౌతిక గాయాన్ని సూర్యాపేట మెడికల్ కళాశాలకు అందించడం అభినందించదగ్గ విషయమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శనివారం నివాళు లర్పించారు. అనంతరం బంటు కృష్ణ ను, ఆయన కుటుంబాన్ని పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కొప్పుల వేనారెడ్డి మాట్లాడుతూ మరణానంతరం కూడా తన భౌతిక కాయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మంచి ఆలోచన చేయడం ఆదర్శనీయమన్నారు. బంటు బుచ్చమ్మ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు పడుతూ ఒక కూలి మేస్త్రిగా తన భర్త బంటు సైదులు సహకారంతో తన కుమారుడు కృష్ణను ఉన్నత చదువులు చదివించి జర్నలిజంలో డాక్టరేట్ తో పాటు సూర్యాపేట జిల్లాకే కాకుండా ఇతరులకు ఆదర్శంగా బంగారు పతకాని సాధించి అరుదైన ఘనతను సాధించే విధంగా తీర్చిదిద్దిన బంటు బుచ్చమ్మ చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్లు జహీర్, బైరు శైలేందర్ గౌడ్,, పోలగాని కవిత బాలు గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లు పాల్వాయి జానయ్య, రషీద్, ఉయ్యాల నరసయ్య, తండు వెంకటేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# కీయోస్కు యంత్రాలతో భక్తులకు ఆధునీకరణ సేవలు





## యాదగిరిగుట్ట దేవస్థానంలో 6 కియోస్కు యంత్రాలు ఈవో

. యాదగిరిగుట్ట సెప్టెంబర్ 13 ప్రభాతవా

భక్తులకు ఆధునిక సేవలు అందించేందుకు యాదగిరిగుట్ట లో 6 యంత్రాలను అందుబాటు లోకి తీసుకురానున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్టకు విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే క్రమంలో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆరు కొత్త కియోస్క్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. సుమారు పది లక్షల విలువతో యంత్రాలను భక్తుల సౌకర్యార్థం కెనరా బ్యాంక్ తమ సేవా కార్యక్రమంలో భాగంగా విరాళంగా అందించింది. ఈ కియోస్క్ యంత్రాలను భక్తులకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఆలయ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నారు.!!

మూడు యూనిట్లు – ప్రసాదం విభాగంలో!! ఒక యూనిట్ – చౌల్ట్రీస్ లో!! ఒక యూనిట్ – దోనార్ సెల్ వద్ద !! ఒక యూనిట్ – వ్రత మండపంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో వివరించారు. ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల యందు భక్తులు తమ అవసరమగు టికెట్లను క్యాష్లెస్ అనగా డిజిటల్ పేమెంట్ ద్వారా పొందవచ్చునని, ఈ స్వీయ సేవా కియోస్క్ యంత్రాల ద్వారా భక్తులు సులభంగా దర్శన టిక్కెట్లు, సేవలు, ప్రసాదాలు, వ్రతాలు ఇతర అనేక సేవలను పొందవచ్చునన్నారు. దీని ద్వారా భక్తులు పెద్ద క్యూలలో నిలబడకుండా, సమయాలపై స్పష్టమైన సమాచారంతో , కౌంటర్ల వద్ద ఆలస్యం లేకుండా వెంటనే బుకింగ్ చేసుకోనుటకు, వేగవంతంగా, సులభంగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. కియోస్క్ యంత్రాల ప్రవేశపెట్టడం ద్వారా ఆలయ సేవల్లో ఆధునీకరణ దిశగా ఒక కీలకమైన ముందడుగు వేసిందని, ఇవి భక్తుల అమూల్యమైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడంలో సహకరిస్తాయనీ, దీంతో భక్తులకు మరింత ఆనందదాయకం, పారదర్శకతతో కూడిన, ఇబ్బందులేని ఆధ్యాత్మిక అనుభవం కలుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యాల అభివృద్ధి కోసం చేసిన ఈ గొప్ప సహకారానికి కెనరా బ్యాంక్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ బోధనలతోనే ప్రత్యేక గుర్తింపు

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 13ప్రభాత వార్త** ఉత్తమ బోధనలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, సర్వే పల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా, ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకుసెప్టెంబర్ ఐదున అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న మాడుగులపల్లి మండల విద్యాధికారిణి సీ ఎచ్ వెంకటమ్మ ను, మండల ఉపాధ్యాయులు శనివారం నాడు మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాలువాతో సన్మానించిన ఉపాధ్యాయులు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో యువకుడు మృతి

నూతనకల్.. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త..

మండల పరి ధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన సామలింగారెడ్డి (34) గుండెపోటుతో శనివారం మృతి చెందారు లింగారెడ్డి మృతి పట్ల పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు

## కంచర్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చకపోవడం, ఉరుమడ్లలో తను చేస్తున్న ప్రజా సేవలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కృష్ణారెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన కురుపటి లింగయ్య, చింతల సైదమ్మ, కురుపటి రామచంద్రం, ఐరగు నరేష్, మట్టిపల్లి అంజయ్య, జనపాల లింగస్వామి, కోరబోయిన స్వామితో పాటు పలువురికి ఆయన బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించి మాట్లాడారు. బీఆర్ఎస్‌లో చేరిన వారంతా కలిసి మెలిసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్, మాజీ సర్పంచులు సుంకరి యాదగిరి గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

తుర్కపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాత వా



సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనములు బిజెపి పార్టీ ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని ఆ సమయంలో జన సంఘ పార్టీ ఉన్న రోజుల్లో రజాకారులపై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ప్రజల తో మమేకమై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ, యాట పెంటయ్య, కందుకూరి చిన్న చలమయ్య, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, దొంకెన రాజు గౌడ్, జక్కుల వెంకటేష్, బానోతు శంకర్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, భీమారం కనకయ్య, తాడికొండ నరసింహులు, ఆకుల భాస్కర్, కందుకూరి వేణు, చిలుకూరి రమేష్, బత్తుల అనిల్ కుమార్, భీమారం నరసింహులు, గుండెబోయిన మల్లేశం, రమేష్ నాయక్, శోభన్ బాబు, జహంగీర్, బొడ్డెల్లి వంశీ పాల్గొన్నారు

# చివరి భూములకు అందని నీరు ఎండిన వరి పైర్లు

**చివరి భూములకు అందని నీరు ఎండిన వరి పైర్లు**
**–ఆందోళన చేపట్టిన రైతులు**
**– సమస్య పరిష్కారానికి అధికారుల హామీ**

నడిగూడెం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 14బి పాలారం మేజర్ కాలువ పరిస్థితి అధ్వానంగా తయారైంది. చివరి భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. కాల్వ కింద సాగుచేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయని చివరి భూముల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వల్లాపురం సమీపంలో శనివారము పలువురు రైతులు తమ సమస్యను పరిష్కరించాలని ఎన్ఎస్పీ అధికారులతో వాదనకు దిగారు. ఆందోళన చేపట్టారు. మేజర్ కాలువ 14 కిలోమీటర్లు ఉండగా కేవలము 9 కిలోమీటర్ల పరిధి వరకు మాత్రమే సాగర్ ఎడమ కాలువ నీరు అందుతుందని మిగిలిన ఐదు కిలోమీటర్ల పరిధిలోని భూములకు నిరంధకపోవడంతో ఎండిపోతున్నాయని ఆందోళన చేశారు. కేవలము 80 క్యాసెక్కుల నీరు మాత్రమే కాల్వకు విడుదల చేయడంతో కాల్వ కింది భూములకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. 120 క్యాసెక్కుల నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాల్వ కింద వల్లపురం, సిరిపురం, త్రిపురవరం, చనుపల్లి, పాలారం, రంగయ్య గూడెం గ్రామాల పరిధిలోని భూములకు నీరందుతుంది. నిర్దేశించిన ఎకరాలకు అందకపోవడంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేయగా నీరంధక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన లక్షల రూపాయలు ఖర్చు చేసి జంగిల్ కటింగ్ కాలువకు ఇరువైపులా చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆరోపించారు. తిరిగి వర్షాలకు కంపచెట్లు మొలవడము, చెత్తాచెదారం పేరుకపోవడము, నాచు ఉండడంతో నీటి ప్రవాహము తగ్గిందని రైతులు అధికారులకు వివరించారు. సాగర్ ఎడమ కాలువ లో అనుకున్న దాని కంటే ఎక్కువ స్థాయిలో నీటిని విడుదల చేస్తున్నప్పటికీ మేజర్ కాలువలకు పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడంతో నీరు అందడం లేదని రైతులు అంటున్నారు. లస్కర్లు నిత్యం పర్యవేక్షించి నీరందేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ మేజర్ కాలువ కింద 4,300 ఎకరాలకు నీరు అందాల్సి ఉండగా పూర్తిస్థాయిలో అందడం లేదని రైతులు ఆందోళన చేశారు. గతంలో రైతులు శ్రమదానంతో కాల్వ మరమ్మతులు చేసుకున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతము వరి పైరులు పొట్ట దశలో ఉన్నందున నీరందేలా చూడాలని రైతులు ఎన్ఎస్పి ఏఈ శ్రీనివాసును కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. నిత్యం పర్యవేక్షిస్తూ నీటి సామర్థ్యాన్ని కాలువలో పెంచి చివరి భూములకు నీరందేలా చూస్తామని ఆయన అన్నారు. రైతులు కూడా సహకరించాలని కోరారు. అధికారులు రైతులకు నచ్చజెప్పి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పోలూరి సత్యనారాయణ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.





## యూరియా కోసం రైతుల ఆందోళన

నడిగూడెం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



యూరియా కోసం రైతులు స్థానిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందు క్యూ కట్టారు. శనివారం ఉదయం 5 గంటల నుండి సహకార సంఘం వద్దకు రైతులు చేరుకున్నారు. యూరియా లోడ్ వచ్చిందని తెలియగానే ఒక్కసారిగా రైతులంతా అక్కడికి చేరుకున్నారు. క్యూలో నిలబడ్డారు. అధికారులు టోకెన్లు ఇచ్చి ఒక్కొక్క రైతుకు బస్తా చొప్పున యూరియా అందించారు. కొంతసేపు ఆందోళన చేపట్టారు. సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సై అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ ముందు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకున్నారు. సాయంత్రం వరకు యూరియా రైతులకు అందించారు. కొంతమందికి అందకపోవడంతో ఇంటి ముఖం పట్టారు. తిరిగి లోడ్ రాగానే అందజేస్తామని అధికారులు రైతులకు తెలిపారు. యూరియా కోసం రైతులు ఇప్పటికీ ఎగబడుతున్నారు. యూరియా కొరతను నివారించాలని సిపిఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ కోరారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది యూనియన్ మండల నూతన కమిటీ ఎన్నిక

తుర్కపల్లి ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో



శనివారం తుర్కపల్లి మండల గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షునిగా ఎరుకల స్వామి గౌడ్, గౌరవాధ్యక్షులుగా పల్లెపాటి లక్ష్మీనరసింహ, ప్రధాన కార్యదర్శిగా ధరావత్ మల్లేష్ ,సహాయ కార్యదర్శిగా నల్ల కరుణాకర్, కోశాధికారిగా తూటి గణేష్, సహాయ కార్యదర్శులుగా ఇటికాల కృష్ణ, తుడం సురేష్, ఉపాధ్యక్షులుగా మాడావత్ బాత్యా, గుబులోత్ శంకర్, కన్వీనర్గా ఇటికాల సుశీల, కో కన్వీనర్ గా కోట లావణ్య నల్ల సత్తెమ్మ, లకావత్ బుజ్జి, నాగారం మంగ లను ఎన్నుకున్నారు.

## ప్రమాదకరంగా మారిన గుంట

నడిగూడెం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



మండలంలోని చాకిరాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై నిర్మించిన కల్వర్టు దెబ్బతింది. కల్వర్టుపై పెద్దగుంట పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. జాగ్రత్తగా వెళ్లకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కల్వర్టు మధ్యలో గుంత పడటంతో రాళ్లు ,కంప వేశారు. పక్కనుండి ఎంతో జాగ్రత్తగా వాహనాలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కల్వర్టుపై ఏర్పడ్డ గుంటను చూస్తే తెలియనివారు జాగ్రత్తగా వెళ్లకపోతే ప్రమాదాలు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. నిత్యం ఈ కల్వర్టు ద్వారా రామాపురం, శ్రీరంగాపురం, రత్నవరం, నడిగూడెం, తెల్లబెల్లి, కోదాడ తదితర గ్రామాలకు పెద్ద ఎత్తున వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కల్వర్టు దెబ్బ తినటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. కల్వర్టుపై ఎంత మాత్రం అజాగ్రత్తగా వ్యవహరిస్తే పక్కనున్న పొలాల్లో పడిపోవడం ఖాయం. ప్రమాదాలు చోటు చేసుకోక ముందే కల్వర్టు మరమ్మతులు జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## అత్యంత దయనీయ పరిస్థితుల్లో గ్రామపంచాయతీల నిర్వాహణ

పల్లె సంతోష్ గౌడ్

రాజాపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల పరిస్థితి అయోమయంగా అగమ్య గోచరం లో పడిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం అత్యంత శోచనీయమని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ల పాలన ముగిసి దాదాపు 18 నెలలు గడుస్తున్న సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ఈ ప్రభుత్వం దోబూచులాడుతుందని స్వతంత్ర భారతదేశచరిత్రలో రాష్ట్రంలో సర్పంచులు ఇంతకాలం పాటు లేకపోవడం బహుశా ఇదే మొదటిసారని ఏద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ల మీద దోబూచులాడటం ఆపేసి ఎన్నికలను నిర్వహించాలని లేనిపక్షంలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## ప్రజాపోరు బాటలో నిరసన

నడిగూడెం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:




మండలంలోని బృందావన పురం గ్రామంలో శనివారము సిపిఎం ప్రజా పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని, మరమ్మతులు జరిపించి ప్లాంట్ పనిచేసేలా చూడాలని మహిళలు నిరసన తెలిపారు. 2009లో ప్లాంటును ప్రారంభించి కొంతకాలము నడిపిన తర్వాత మూతపడిందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఎన్నికల ముందు వాటర్ ప్లాంట్ నడిపించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినందున అమలు చేయాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు మినరల్ వాటర్ దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని అదేవిధంగా కోతుల బెడద కూడా తీవ్రంగా ఉందన్నారు. వీధి దీపాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, నాయకులు వెంకటనారాయణ, వీరస్వామి, కనకమ్మ, నరసమ్మ, లక్ష్మి, రమణ, సాలమ్మ, పద్మ, శారద, మాధవి, గోవిందమ్మ, కనకమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు

కోదాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని తహసిల్దార్ వాజిద్ అలీ అన్నారు. శనివారం పట్టణంలోని బాలాజీనగర్ ఎస్సీ(ఏ) బాలుర హాస్టల్, ఆనంత గిరి రోడ్డులో గల బాలుర ఎస్సీ(బి)వసతి గృహాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనన్నారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గమనించి వసతి గృహంలో జరిగే సమావేశలకు తరచూ హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ కు దీటుగా ఎంతో ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్ లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నదని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో వార్డెన్లు బి ప్రభాకర్, దేశబోని సైదులు, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ఉపాధ్యాయులు ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు స్కాలర్షిప్ పంపిణీ

కోదాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

కోదాడ ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అవోపా ఆధ్వర్యంలో ఆదివారం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ నిర్వహించనున్నట్లు పట్టణ అవోపా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆవోపా 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద వైశ్య విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను, పేద ఆర్యవైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లను ఈ కార్యక్రమంలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు వివిధ పోటీలను, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించే వార్షికోత్సవ వేడుకలలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

హాలియా,ప్రభాతవార్త, సెప్టెంబర్ 13: భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి వార్షికోత్సవ సభను జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో జరుగుతున్న దోపిడీ పీడన వెట్టిచాకిరికి దొరలు, జమీందారులు, జాగిర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజల పక్షాన నిలబడ్డారని అన్నారు. పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, మూడు వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాకిరి రద్దు చేయబడిందని జమీందారులను గ్రామాల నుండి తరిమికొట్టారని అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్న పాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ మహత్తర పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించి ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ పోరాటంలో అనేకమంది ముస్లింలు మగ్దూమ్ మొయినుద్దీన్, సోయబుల్లా ఖాన్, షేక్ బందగి తదితరులు నిజాం పాలన వ్యతిరేకంగా విరోచితంగా పోరాడారని అన్నారు. ఈ రాష్ట్రంలో సాయుధ పోరాట నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. ఈనెల 10 నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట వారోత్సవాలను పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు దైద శ్రీను, దుబ్బారాం చంద్రయ్య, కందుకూరు కోటేష్, జటావత్ రవి నాయక్, మండల కమిటీ సభ్యులు ఆకారపు నరేష్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్, మల్లికంటి చంద్రశేఖర్, రేవెల్లి వెంకటేశ్వర్లు, వెంపటి మహేష్, కొండేటి సామంతు, వర్షిత్, పొదిల వెంకన్న, ఎస్కే జానీ, దొరపల్లి మల్లయ్య, దుబ్బ కొండల్, అనిల్, రంగా, కమల, మంగ, శాంతి భద్రతలను తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే లంబాడ గిరిజన సమావేశం ను జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త: ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం టౌన్ హాల్లో జరిగే బంజారా గిరిజన బిడ్డల సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని పలువురు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం హుజూర్ నగర్ లో నిర్వహించిన సమావే శం లో వారు మాట్లాడుతూ ఎస్టి రిజర్వేషన్లలో లంబాడీలను తొల గించే కుట్ర ను ఎదిరిస్తూ లంబాడి ఐకమత్యాన్ని చాటాలని పిలుపు నిచ్చారు. నాయకులు సోయం బాపు రావు, తెల్లం వెంకట్రావు లు ఎస్టీ జాబితా నుండి లంబాడ లను తొలగించాలని సుప్రీం కోర్ట్ నందు పిటిషన్ వేయడం దుర్మా ర్గం అన్నారు. రాజ్యాంగ బద్ధంగా లంబాడీ లకు కల్పించిన హక్కు లను కాలరాస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆదివారం ఉదయం 10 గంటల కు టౌన్ హాల్లో జరిగే కార్యక్రమా నికి నియోజకవర్గంలోని బంజా రా ముఖ్య నాయకులు పాల్గొ నాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థక రాష్ట్ర అధ్యక్షులు నగేష్ రాథోడ్, ఉపా ధ్యక్షులు బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా నాగు నాయక్, ధరావత్ రవి నాయక్, బాణావత్ బీలా నా యక్, బాణావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ముప్పారం లిఫ్ట్ కెనాల్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే భగత్

నిడమనూరు ప్రభాత వార్త సెప్టెంబర్13 నిడమ నూరు మండలంలోని ముప్పారంలి3 లిఫ్ట్ కెనాల్ సైడ్ వాల్స్ కూలిపోవడంతో శనివారం రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పారం లి3 లిఫ్టు గత ఏడాది సెప్టెంబర్ లో కూలిపోతే ఇంతవరకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ పనులు పూర్తి చేయలేదని విమర్శించారు. లిఫ్ట్ కింద 4800 ఎకరాలకు పంట చేనులకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. లిఫ్ట్ కెనాల్ పనులకు టెండర్లు పూర్తయిన ఇప్పటివరకు గిఫ్ట్ పై స్థానిక ఎమ్మెల్యే రివ్యూ నిర్వహించలేదని విమర్శించారు. తలాపున కృష్ణా ఉండి భారీ వర్షాలు పడుతున్న నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు నెలల్లో పూర్తయ్య లిఫ్టును ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నా రు. కాంగ్రెస్ పాలనలో యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే రైతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. వక్క రాష్ట్రంలో లేని యూరియా కొరత, తెలంగాణ రాష్ట్రంలో రావడం దద్దమ్మ సీఎం రేవంత్ రెడ్డి చేతకానితనం వల్లే నని విమర్శించారు. గతంలో కెసిఆర్ రైతులకు ఎలా యూరియా అందించారో కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ వల్లే రాష్ట్రంలో యూరియా కొరత అని తక్షణమే రేవంత్ రెడ్డి యూరియా పై సమీక్ష నిర్వహించి రైతులకు యూరియా అందించాలన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ లో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి వచ్చే సంవత్స రం కోసం రైతులు యూరియా దాచుకోవడం వల్లే కొరత ఏర్పడింది అనడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఉన్నం భాస్కర్, మేరుగు రామలింగయ్య, పిల్లి రాజు, కాటం నాగరాజు,దాసు, గౌరు సాయి, మామిడి శంకర్ బొల్లం సైదులు , కూరాకులమని, పిల్లి మారుతి, జక్కల శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# గుర్తు తెలియని వాహనం. ఢీ.... వ్యక్తికి తీవ్ర గాయాలు

త్రిపురారం. ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన శనివారం మండలంలోని రాజేంద్రనగర్ లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన పల్లా నాగేశ్వరరావు ఆర్టిసి డ్రైవర్ గా పనిచేస్తుండగా శనివారం తన స్వగ్రామం నుండి విధులకు హాజరు అవుతుండగా మండలంలోని రాజేంద్రనగర్ గ్రామం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అతని తలకు, కాలుకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.






# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం. ప్రభాతవార్త: దామర చర్ల మండలం తిమ్మాపురం 33 కెవి ఫీడర్ లైన్ పనులు జరుగుతున్నందున ఈనెల 14న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మాటూరు విద్యుత్ ఉపకేంద్రం లోని రాగడప ఫీడర్ పరిధిలోనిగ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ అ దావత్ బాలు తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మాటూరు విద్యుత్ ఉపకేంద్రం లోని నిర్దేశిత ఫీడర్ పరిధిలోని రాగడప, పలుగు తండ, కాపు వారి గూడెం, లచ్చ తండా, కుంకుడు చెట్టు తండా, మీట్యా తండా గ్రామాలలోని అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు చేస్తున్న ఈ మరమత్తు పనులకు విద్యుత్ సిబ్బంది, ఉద్యోగులు, అధికారులకు సహకరించాలన్నారు.

# మహిళ మృతదేహం లభ్యం

త్రిపురారం.ప్రభాతవార్త: మండలంలోని కంపా సాగర్ చిన్న చెరువు లో మహిళ మృతదేహం లభ్య మైనట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బాబు సాయి పేట గ్రామానికి చెందిన సకినాల రాధమ్మ తన భర్తసకినాల రాధాకృష్ణ ల మధ్య ఈనెల 10న కుటుంబ ఆర్థిక వ్యవహారాల విషయంలో జరిగిన గొడవ ని దృష్టిలో పెట్టుకొని ఆమె ఇంట్లో ఎవరు లేని సమయంలో అదే రోజు ఇంట్లో నుండి వెళ్లి కంప సాగర్ గ్రామ శివారులో గల ఎన్ ఎస్ పి కాలంలోకి దూకింద న్నారు. శనివారం చిన్న చెరువులో మహిళ మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో శవాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ తరలించి మృతురాలి భర్త రాధాకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కైగూ రి నరేష్ తెలిపారు.

# తిరుపతయ్య చిత్రపటానికి నోముల నివాళులు

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13:




హాలియా మున్సిపాలిటీకి చెందిన బత్తుల తిరుపతయ్య ఇటీవల మృతి చెందడంతో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు చేగొండి కృష్ణ, పట్టణ యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, మాతంగి కాశయ్య, మహిళా అధ్యక్షురాలు గడ్డం రమణ, కిలారి కృష్ణ, బూడిద గోవింద్, గురజాల సైదులు, గడ్డం సోము, పిల్లి వెంకట్, బుర్రి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు యూరియా పంపిణీ

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 13: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రతిరోజు యూరియా పంపిణీ జరుగుతుందని నియోజకవర్గ వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత తెలిపారు. శనివారం పత్రిక ప్రకటనలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు అయినా పెద్దవూర, త్రిపురారం, నిడమనూరు, అనుముల గుర్రంపోడు, తిరుమలగిరి (సాగర్) లలో ప్రతిరోజు అన్నిచోట్ల రెగ్యులర్ గా ఎరువుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, అంతేగాక క్రౌడ్ మేనేజ్మెంట్ కోసం అదనపు కౌంటర్లను రైతు వేదికలలో ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియాను సాఫీగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎరువుల పంపిణీలో రైతులు సహకరించాలని కోరారు.

# ముందస్తు అరెస్టులు సరైందికాదు

## త్రిబుల్ ఆర్ బాధితులు

*గట్టుప్పల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ పోలీసులు రైతులు,వామపక్ష నాయకులను శనివారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేయడం సరైన విధానం కాదని రైతుసంఘం జిల్లా నాయకుడు చాపల మారయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పు చేయాలని భూములు,ఇండ్లు కోల్పోయిన రైతులకు న్యాయమైన మద్దతు కల్పించాలని వామపక్షాలు నిరంతరం ముందుకు వస్తున్నాయని తెలిపారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ధర్నా కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని వామపక్ష నాయకులు,సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,మరికొంతమంది రైతు నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం అస్వీకరించదగిన చర్య అని,ఇది



ప్రజాసంక్షేమాన్ని దాటటి ప్రభుత్వ నిర్భంధ చర్యగా భావించామని ఆయన పేర్కొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ కంటే డబుల్ రేటు నష్ట పరిహారం చెల్లించాలని,భూమికి భూమి,ఇండ్లకు ఇండ్లు కట్టించి వారికి ఆశ్రయం కల్పించాలని డిమాండ్ చేశారు.సరైన న్యాయం జరుగకపోతే వామపక్షాల ఆధ్వర్యంలో న్యాయ మార్గాలకోసం నిరంతర ప్రజా ఉధ్యమాలు చేపడతామని మారయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మోదుగు సత్తిరెడ్డి,శేఖర్‌రెడ్డి,బండారు అంజయ్య, భీమనపల్లి మారయ్య,కట్ట వెంకన్న,పబ్బు మారయ్య,గుమ్మికొండ అల్వాల్‌రెడ్డి,వర్కాల యాదగిరి,చెరిపెల్లి చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

## సాదాబైనామా క్రమబద్దీకరణ కాంగ్రెస్ చిత్తశుద్దికి నిదర్శనం

*కొండమల్లేపల్లి,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

రైతన్నలకు ప్రభుత్వాలు ఎంత చేసినా తక్కువే అని,సాదాబైనామకు క్రమబద్దీకరణ చేసి రైతులపట్ల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్‌పార్టీ చిత్తశుద్దికి నిదర్శనమని కొండమల్లేపల్లి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి కొనియాడారు.గత ప్రభుత్వం సాదాబైనామా క్రమబద్దీకరణ తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 2020 చిత్తశుద్ది లోపించి న్యాయపరమైన వివాదాలతో మద్యలోనే ఆటకెక్కిందని,ఇటీవల సాదాబైనామా క్రమబద్దీకరణకై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా



రెండేళ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికలకిముందు ఇచ్చిన హామీలను ఒకటొక్కటిగా నెరవేర్చుతూ ప్రజలపట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్దిని నిలబెట్టుకుందని అన్నారు.సాదాబైనామా క్రమబద్దీకరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఆర్ 2025 భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చి సెక్షన్ -6,సబ్ సెక్షన్ -1 ద్వారా ధరఖాస్తులు క్రమబద్దీకరణ అవకాశం కల్పించిందని అన్నారు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం చిత్తశుద్ది లోపించి,న్యాయపమరైన వివాదాలతో మద్యలోనే నిలిచిపోయిందని గుర్తు చేశారు.ఈ సాదాబైనామా క్రమబద్దీకరణ కార్యక్రమంద్వారా రాష్ట్రంలోని దాదాపు 9లక్షల 80వేలమంది చిన్న చన్నకారు రైతులకు లబ్ది చేకూరుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్లలో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్‌కు చిన్న సన్నకారు రైతుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## వెంకటరామ్‌రెడ్డి రాజకీయ ఆరంగ్రేటం ।

*చండూరు రూరల్,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

మండలంలోగల పుల్లెంల గ్రామానికి చెందిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరామ్ రెడ్డి రాజకీయ ఆరంగ్రేటం చేయనున్నట్లు పలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ఉన్న వెంకటరామ్‌రెడ్డి రాజకీయనాయకుల దృష్టిలో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ క్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఆయనను



తమ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపనున్నట్లు మండలంలో ఊహాగానాలు వెల్లువెత్తున్నాయి.గత నాలుగైదు సంవత్సరాలుగా టిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ప్రశంసలు పొందారు. యువకులు చేసే సేవా కార్యక్రమాలకు చేయూతనం దివ్వడం,అన్ని గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం,ఉత్సవాలలో నిర్వాహకులకు అండగా ఉండటమే కాకుండా క్రీడాపోటీలు నిర్వహించి,నగదు బహుమతి, పురస్కారాలు అందించడం,మహిళలకు ముగ్గులపోటీలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనివ్వడం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు వెంకటరామ్‌రెడ్డి. ప్రధాన పార్టీలు అవకాశం ఇస్తే జెడ్పీటిసిగా పోటీచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఆయన తల్లిదండ్రులు బొబ్బల సంధ్యారాణి, మురళి మనోహర్‌రెడ్డి పుల్లెంల గ్రామ సర్పంచ్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు.

## సరికొండ హనుమాయమ్మ మృతి

*తల్లాడ ప్రభాతవార్త*

స్వాతంత్ర సమరయోధులు సరికొండ పాండు రాజు సతీమణి హనుమాయమ్మ శనివారం సాయం త్రం అనారోగ్యంతో తల్లాడలో ఆమె స్వగృహంలో మృతి చెందారు. వీరి కుటుంబంలో మొదటి నుండి కాంగ్రెస్‌లో క్రీయాశీలకంగా పనిచేశారు. పాండురాజు,హనుమాయమ్మలు స్వాతంత్ర్య సమర యోధులు వీరికి నలుగురు కుమారులు కలరు.

## చింతపండు దొంగలందరిపై చర్యలు తీసుకోవాలి



*యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 13 ప్రభాత వా*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న దొంగల అందరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాదగిరిగుట్ట ఈవో వెంకట్ రావుకు వినతి పత్రం అందజేశారు . ప్రసాదాల తయారీకేంద్రంలో చింతపండు దొంగిలించేందుకు విఫలయత్నం చేశారని, ఇందులో బాధ్యులైన అందరిపై చర్యలు తీసుకోకుండా కేవలం దళిత సామాజిక వర్గాలకు చెందిన వారిపైనే చర్యలు తీసుకున్నారని ఆలయ ఈవో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చింతపండు దొంగతనం సంఘటనలో కీలకమైన అధికారుల ప్రమేయం ఉందని ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . ఆలయంలో పనిచేసే ఉద్యోగులకు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కోట ప్రకారం ప్రమోషన్ల కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు మంద శంకర్,బూడిద జాని, ఎర్రగుంట ప్రభాకర్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...




## యూరియాకోసం ఎదురు చూస్తున్న రైతన్నలు



*చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్‌లోగల గ్రోమోర్‌వద్ద,అగ్రోస్ రైతు సేవా కేంద్రంవద్ద యూరియా లారీ వస్తుందని ముందస్తు సమాచారం తెలుసుకున్న రైతున్నలు శనివారం ఉదయం ఫర్టిలైజర్ షాపు యజమానులు షాపులు తీయకముందే తమ ఆధార్‌కార్డులుతో వచ్చి యూరియాకోసం లైన్‌లో వేచి ఉండటం జరుగుందని ఆవేధన వ్యక్తం చేశారు.తమకు యూరియా బస్తాలు వస్తాయా..రావా అని ఎదురు చూడటం జరుగుతుందని అన్నారు.

## ఎమ్మార్పి ధరలకే యూరియా విక్రయించాలి... అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తప్పవు



*చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు ఎమ్మార్పి ధరలకే యూరియాను విక్రయించాలని చండూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి అన్నారు.శనివారం చండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫర్టిలైజర్ డీలర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ రైతులకు యూరియాను ఎమ్మార్పి ధరలకే విక్రయించాలని,అక్రమంగా యూరియాను నిల్వచేసి కొతర సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏడిఏ వేణుగోపాల్ మాట్లాడుతూ డీలర్లు ఎవరూయూరియాను అధిక ధరలకు విక్రయించవద్దని,అలా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని,అటువంటి షాపుల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణదారులు ప్రతినిత్యం స్టాక్‌బోర్డు ,రిజిస్టర్,ఈపాస్ యంత్రాలను అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్,మండల ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

## నర్సయ్యగౌడ్‌ను సన్మానించిన గౌడసంఘం



*చండూరు,13సెప్టెంబర్,ప్రభాతవార్త:*

చండూరు గౌడ సంఘం అధ్యక్షులు బోడ లవకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సంఘం కమిటీ సభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బూర నర్సయ్యగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయనతో గౌడ కులస్తుల సేవా,అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.ప్రధానంగా చండూరు శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణం గురించి వివరించారు.తనవంతు సహాయం అందిస్తానని ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ తెలిపినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవాధ్యక్షులు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్,కోశాధికారి బొల్లేపల్లి రాజ్‌గౌడ్,ఉపాధ్యక్షుడు మోగుదాల పెద్ద దశరథగౌడ్,బోడ శ్రీనివాసులుగౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ గురజ మహేష్‌గౌడ్, పందుల సత్యంగౌడ్,యూత్ అధ్యక్షేఉడు మోగుదాల ప్రవీణ్‌గౌడ్,నల్ల వెంకన్నగౌడ్,నల్ల సాయిగౌడ్,తదితరులు పాల్గొన్నారు

# సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ(ఎం) ప్రత్యేక తెలంగాణ కమ్యూనిస్టుల కృషి ఫలితం...**



**నార్కట్ పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారో త్సవంలో భాగంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు ప్రతి శాఖలో జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కల్లూరి యాదమ్మ అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ అందుకే అన్నారు పెద్దలు ముందు వచ్చిన చెవుల కంటే వెనుక వచ్చిన కొమ్ములకే బలం ఎక్కువని. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పిస్తే ప్రత్యేక తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న సాయుధ తెలంగాణ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించడానికి ఈ ప్రభుత్వాలకు మనసు రావడం లేదు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపింది అసలు కమ్యూనిస్టులు,జైలు జీవితాలను గడిపింది, తూటాలకు బలయింది కమ్యూనిస్టులు, సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్,బిజెపి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించాలని చూస్తున్నారు. చరిత్రను చరిత్రగా చూడాలి వక్రీకరిస్తే ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు.నేడు కుర్చీలో కూర్చుని రాజభోగాలను అనుభవించేది ఒకరు,ఆనాడు తెలంగాణ రైతాంగ పోరాటం కోసం పోరాడింది కమ్యూనిస్టులే ,ప్రత్యేక తెలంగాణ కావాలని పోరాడింది కమ్యూనిస్టులే అని అన్నారు. ముందుగా సిపిఐ(ఎం) జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, శ్రీను, సహాయ కార్యదర్శి మాడగోని సైదులు,దండు శంకరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దండు శంకర్, బొంగు లింగయ్య, వడ్డేపల్లి యాదయ్య,పొడిచేటి యాదగిరి,బిక్షం,నరసింహ భారతమ్మ,లింగమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల కడుపునింపే సంఘం సీఐటీయూ సలీం

**సిఐటియు మండల సమన్వయ కన్వీనర్ ఆదిమల్ల సుధీర్.....!!**




**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 13** కేతేపల్లి మండలం మండల కేంద్రంలో ఈరోజు సీఐటీయూ మండల సమన్వయ కమిటీ జనరల్ బాడి సమావేశ ఆదిమళ్ల సుధీర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం.డి.సలీం ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మండలం లో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి వారి సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తూ పాలక వర్గం, అధికారుల దృష్టికి తీసుకు పోయి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసిన సంఘం సీఐటీయూ సంఘం అని అన్నారు. ఈ ప్రాంతం లో ప్రజల్లో చైతన్యం పరిజ్ఞానం అధికంగా ఉన్న ప్రాంతం ఇక్కడి పోరాటాలు జిల్లా పోరాటాలకు ఆదర్శం గా నిలిచాయి అని గుర్తు చేశారు. కార్మికుల వైపున కార్మికుల గొంతు గా సీఐటీయూ పనిచేసి అనేక విజయాలు సాధించిన ఘనత ప్రత్యేకత సీఐటీయూ చరిత్ర అని అన్నారు. సందర్భంగా సీఐటీయూ మండల సమన్వయ కమిటీని ఎన్నుకోవటం జరిగింది. కన్వీనర్ గా ఆదిమల్ల సుధీర్ ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి సభ్యులు గా 16 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు పెంజర్ల సైదులు, లక్కపాక రాజు, అధ్యక్షులు కోనేటి సైదులు, ఉపాధ్యక్షుడు తాళ్ల సైదులు, పెరిక జ్యోతి, కార్యదర్శి మాందాస్ సైదులు, గొల్లపల్లి వెంకన్న, శోభ,కోశాధికారి వంటల లింగయ్య,సోషల్ మీడియా కోటయ్య, తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**డిండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త,**





యూరియా కొరత రోజురోజుకీ తీవ్రమవుతోంది. తెల్లారి లేచింది మొదలు తిండి తిప్పలు మాని ఎరువుల దుకాణాల ముందు, వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు బారులు తీరినా బస్తా యూరియా దొరకట్లేదు. ఓ వైపు పంట అదను దాటి పోతుండటంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలకు దిగుతున్నారు. సమయానికి యూరియా అందించక పోతే తీవ్ర నష్టాలు తప్పవని గగ్గోలు పెడుతున్నారు. మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు కళ్ల కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. సాగు పనులు జోరుగా నడుస్తున్న తరుణంలో రైతులు రోజుల కొద్దీ దుకాణాల ముందు నిరీక్షి స్తున్నారు. రేయి పగలు తేడా లేకుండా ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. పంటలు వేసిన 20 రోజుల్లోపే ఎరువులు చల్లాలని ఆ తర్వాత వేసినప్పటికీ దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిండి మండలకేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రం వద్ద ఉదయం 4 గంటల నుంచే రైతులు చెప్పులను వరుసలో పెట్టి పడిగాపులు కాశారు. రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. రైతులను వేధిస్తున్న యూరియా కొరఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలతో సతమత మవుతున్న రైతన్నలకు యూరియా కొరత మరింత వేధిస్తోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఎరువుల దుకాణాల ముందు చిన్నాపెద్దా తేడా లేకుండా బారులు తీరారు. మండలం లో యూరియా టోకెన్ల కోసం రైతులు గోడలు దూకి పరుగెత్తారు. వాన తెరిపినిచ్చిన నేపథ్యంలో పంటకు ఎరువు అందిద్దామని అనుకుంటే యూరియా కొరతతో దిక్కుతోచని స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు ఇతర పురుగుల మందులకు, యూరియా బస్తాలకు లంకె పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని ఇతర మందులు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో రైతులకు తక్షణమే యూరియాను సరఫరా చేయాలని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు అవసరమైన యూరియాను మన రాష్ట్రానికి వచ్చే విధంగా చూడాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.




# పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎమ్మెల్యే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13**





అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించు కోవాలనుకునే పేదలకు పెన్నిధి ముఖ్య మంత్రి సహాయనిది అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. పేదలకు వరం ముఖ్య మంత్రి సహాయ నిధి అని అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని నార్కెట్పల్లి మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత పెద్ద వ్యాధి అయినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్స పొందే అవకాశం ఉన్నందున అర్హులైన పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, రాజశేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి మాస కళ్యాణోత్సవం

***నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 13***



నార్కెట్పల్లి మండల కేంద్రంలోని అత్యంత మహిమాన్వితమైన శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవాలయం లో స్వామి అమ్మవార్ల మాస కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం అర్చకులు స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కన్నుల విందుగా కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి సత్తయ్య యాదవ్ పలువురు ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్,గంధం భాస్కర్ వాణి దంపతులు,ఇదుకుల్లా బిక్షమయ్య సునీత దంపతులు,దోసపాటి విష్ణుమూర్తి, మీలా సోమయ్య, పసునూరి రవీందర్, సామా కొండల్ రెడ్డి,బండారు రమేష్,దోసపాటి వేణు, అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

# చార్లెట్ చారిటబుల్ బేతస్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 13**

చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ బేతస్త ఫౌండేషన్ ల ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్ట్ వ్యవస్థాపకుడు జాటోత్ డేవిడ్, దుర్గం ప్రభాకర్ లు చెప్పారు.కేతేపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా నిరుపేదలైన ప్రజలకు ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా ఉపయోగపడతామన్నారు.సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం మీగడం పాడు తండా కు చెందిన భూక్యా కరుణాకర్ అతని కుమారుడు సొలొమోను, రూపావత్ ప్రేమ్ కుమార్లు రోడ్ ప్రమాదం లో తీవ్ర గాయలపాలై న విషయం తెలుసుకున్న చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు. వారి కుటుంబనికి నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ముల్లంగి జాకబ్ రాజు,దుర్గం ప్రభాకర్, పాతకోటి దేవదానం, బానోత్ చందు, భూక్యా సోమల్లీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాగ్ అడాప్షన్, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







*నల్గొండ రూరల్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:*

దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగి పోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసర మని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్ని నల్గొండ జిల్లాలో నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. ఒకవైపు కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్ ఇస్తూనే, కుక్కలను కాపాడే ప్రయత్నం చేయాలని, ఎవరూ కుక్కలకు హాని చేయవద్దని, ఎట్టి పరిస్థితిలో చంపకూడదని అన్నారు. కుక్క కాట్లపై ఇటీవలి సుప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలో సుమారు 40 వేల కుక్కలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తున్నదని, అయితే అమెరికా లాంటి దేశాల్లో కుక్కలను సైతం మనుషుల్లాగా చూస్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని ,ప్రత్యేకించి కుక్కలకు ఫైవ్ స్టార్ హోటళ్లు ఉన్నాయని తెలిపారు. కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో పూర్తి సహ కారం ఇస్తామని, ప్రజలు కుక్కల బారిన పడకుండా ఉండేందుకు గాను కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో వీధి కుక్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరిగిపోయి వాటి దాడులు ఎక్కువ అవుతున్నాయని, వాటిని నివారించేందుకు కుక్కల దత్తత వ్యాక్సినేషన్స్, స్టరీలైజేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహారాన్ని వీధుల్లో వేయడం, కుక్కలకు ఆహార పదార్థాలను అందిం చడం, తదితర కారణాల వల్ల కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఆహారాన్ని బయట పడవేయొద్దని కోరారు. కుక్కలను చంపడం నేరమని, అలా కాకుండా కుక్కల సంఖ్య పెరగకుండా స్టరీలైజేషన్ చేయడం వాక్సినేషన్ చేయడం వంటివి చేపట్టడం జరుగు తున్నదని, కుక్క కొరికిన వారు తప్పని సరిగా రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, పెంపుడు కుక్కలకు ఇండ్లలో వ్యాక్సినేషన్ ఇప్పించాలని ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో 92,000 గృహాలు ఉండగా, సుమారు 5,000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరుఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే కుక్కల బెడద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్యక్రమంలో 49 కుక్కలను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఎఫ్ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మోనిక, అడిషనల్ రమేష్, ఆర్డిఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మ, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**

సీపీఎం మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని సీపీఎం జిల్లా కమిటీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల మాజీ కార్యదర్శి అరూరి శ్రీనివాస్ అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను శుక్రవారం రాత్రి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు హాజరై ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి పార్టీలో ఐదు దశాబ్దాలపాటు క్రియాశీలక భూమిక పోషించారన్నారు. జీవితాంతం ప్రజల పక్షాన నిలబడి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. మేధాశక్తి కలిగినా పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. విద్యార్థి నాయకుడిగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని నిలదీసి ధర్నా చేసిన ధైర్యవంతుడన్నారు. బహుభాషా పాండిత్యం కలిగిన ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మతతత్వాన్ని ఎదుర్కోవడానికి ఏర్పడిన ఇండియా కూటమి రూపకల్పనలో ఏచూరి ముఖ్య భూమిక పోషించారని వెల్లడించారు. ప్రజా సమస్యలపై నిరంతరం



పోరాడడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని గుర్తుచేశారు. పార్టీ సీనియర్ నాయకుడు పంది నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు నెలికంటి నర్సింహా, శాఖ కార్యదర్శులు అరూరి దుర్గయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహా, అరూరి శంభయ్య, ఊషయ్య, ఆడెపు రమేష్, గడ్డం నర్సిరెడ్డి, ఏరుకొండ బసవయ్య, కునూరు గణేష్, గోలి సాయి కిరణ్, ఇస్తారి యాదిరెడ్డి, అంతటి సురేష్, మేడి మనోజ్, చిరగోని లింగయ్య, ఊశయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**డిండి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త,**

వసతి గృహ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తుందని ఎస్సీ హాస్టల్ బాలుర వసతి గృహ వార్డెన్ నాగరాజు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహము నందు తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్ నాగరాజు మాట్లాడుతూ వసతి గృహంలో కల్పిస్తున్న వసతులు మెనూ ప్రకారం భోజనము, బెడ్ షీట్స్, కార్పెట్ నోట్ బుక్స్, పారగాన్ చెప్పులు, 4 జతల దుస్తులు గురించి చర్చించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యలో చక్కగా రాణించి మంచి గుర్తింపు ను తీసుకురావాలని ఈసందర్భం గా ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ శ్రీనివాసు లు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ రామారావు, రిటైర్డ్ పీటీ వంగాల శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఖాజా, ఏఎన్ఎం వృక్షాన, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



## యామపురికి దారి కుక్కడం క్రాసింగ్

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 13ప్రభాత వార్త** నార్కెట్ పల్లి, అద్దంకి రాష్ట్ర రహదారి పై కుక్కడం గ్రామ క్రాసింగ్ వద్ద ఎదురుగా వాహనాలు రావడం తో, నిత్యం ప్రమాదాలకు కారణ మవుతున్నాయని, విశాఖ, లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీకి వచ్చి పోయే వాహనాలు, నిత్యం రాంగ్ రూటులో వస్తుండటంను ఎవరు పట్టించు కొక పోవడం , రాంగ్ రూట్ వాహన దారులకు అవగాహనా కల్పించాలని,లేదా ఇక్కడ అండర్ పాస్ నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.




## జిల్లా వ్యాప్తంగా కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ




**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ ఆధ్వర్యం లో శనివారం జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 13 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ లోక్ అదాలత్ లో 71 సివిల్, 15921 క్రిమినల్, 96 మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 50 బాంక్ కేసులు, 73 సైబర్ క్రైమ్ కేసులు, 35 - ట్రాన్స్కొ, 10446 ట్రాఫిక్ చాలాన్ కేసులు, మొత్తం - 26692 (పెండింగ్ మరియు ప్రిలిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.5,00,95,000/ నష్టపరిహారం ఇప్పించగా, రూ. 3283184/ బాంక్ కేసులలో రుణపరిహారం ఇప్పించడం, సైబర్ క్రైమ్ కేసులో రికవరీ డబ్బులు రూ. 451245/ యిప్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఎం. నాగరాజు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి పి.పురుషోత్తం రావు, మరియు ఇతర న్యాయమూర్తులు మరియు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంత రెడ్డి, మంద నగేష్, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతులకు అందని యూరియా

### ఇంకా ఎన్నాళ్లు ఈ బాధలు

### యూరియా కష్టాలు, క్యూలో ఉన్న అందని యూరియా, క్యూలో నిలబడిన మహిళలు నిరుత్సాహంతో వెను తిరిగిన రైతులు



**చందంపేట ప్రభాతవార్త సెప్టెంబర్ 13** చందంపేట మండల పోలేపల్లి లో పి ఎస్ ఎస్ వద్ద రైతులు బారులు కట్టి నిలబడ్డారు. సాగు పనులు ఊపొందుకున్న వేళ అన్నదాతలకు ఎరువు కష్టాలు తప్పడం లేదు. మండలంలోని సరిపడా యూరియా నిల్వ లు ఆయకట్టు రైతాంగం అష్ట కష్టాలు పడుతున్నారు. మండలంలోని చిత్రియాల వ్యవసాయ సహకార సంఘం కార్యానికి 20 టన్నుల (444) బస్తాలు యూరియా వచ్చిందన్నారు. సమాచారం తెలుసుకున్న వివిధ గ్రామాల రైతులు మహిళలు 6 గంటల ఉదయం నుంచి పిఏసిఎస్ వద్ద యూరియా కోసం ఎగబడ్డారు. ఎక్కువమంది రైతులు రావడంతో యూరియా సిబ్బంది చందంపేట ఎస్సై కు సమాచారాన్ని అందించారు. పోలీస్ సిబ్బందితో అక్కడి చేరుకుని రైతులను, మహిళలను వరుస క్రమంలో నిలబెట్టి యూరియా ఒక్కొక్క రైతుకు తక్కువ ఉండడంతో రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు. అయినా సరిపడా లేకపోవడంతో చాలామంది రైతులు నీరు ఉత్సాహంతో వెనుతిరి గారు.

## తపాలా కార్యాలయం వద్ద బారులు తీరిన మహిళలు

*వలిగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి ౖ పథకాన్ని ప్రవేశపెట్టగా మహాలక్ష్మి ౖ పథకాన్ని పొందడానికి తపాలా కార్యాలయంలో ఆన్ లైన్ అకౌంటు పొందడానికి శనివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద బారులు తీరారు. రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆన్ లైన్ అకౌంట్ కార్డులను తపాల అధికారి విక్రమ్ చారి మహిళలకు ఆన్ లైన్ అకౌంట్ కార్డులను అందజేశారు.



ఈ కార్యక్రమంలో తపాల సిబ్బంది మైసొళ్ల శంకర్ , లక్ష్మీ ౖనర్సు, పలుసం బిక్షపతి,రాజేంద్ర, రవి, క్రాంతి, నవీన్,ప్రవీణ్,లవ కుమార్, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ పై శిక్షణ

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*




విద్యార్థులు ఉపాధ్యాయులలో పర్యావరణహిత ఆలోచనలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ పై మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాల స్వచ్ఛత పర్యావరణ పరిరక్షణ పాటించడంతోపాటు హరిత పాఠశాలలు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని పాఠశాలల్లో ఎస్ హెచ్ఆర్వీఆర్ పై గ్రేడింగ్ ఇవ్వనుంది అన్నారు. మంచి గ్రేడింగ్ వచ్చిన పాఠశాలకు రాష్ట్రస్థాయిలో లక్ష రూపాయల నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. నగదు తో పాటు విహారయాత్ర కల్పించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో కచ్చితంగా సర్వే చేసి 30వ తేదీ వరకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రేనిగా డాక్టర్ ఎస్ వి రామరాజు శిక్షణ ఇచ్చారు. సర్వేలో భాగంగా పాఠశాల వివరాలు ఫోటోలను అప్ లోడ్ చేయాలన్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి పాఠశాలను సంబంధిత అధికారి సందర్శించే ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేస్తారని చెప్పారు. మండలానికి ఉత్తమ పురస్కారం వచ్చేలా ప్రతి ఒక్క ప్రధాన ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి సురేష్ రెడ్డి కోరారు.

## బీఆర్ఎస్ నాయకున్ని పరామర్శ

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*



మండలంలోని రాయిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ కుమారుడు పంజాల వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, కూరెళ్ళ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, ఆత్మకూరు ఎంపిటిసి యాస కవిత, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, సింగిల్ విండో డైరెక్టర్ పుట్ట నర్సిరెడ్డి, గాజుల సిద్ధిరాములు, పరకాల రాములు, బెజ్జరబోయిన సత్యనారాయణ, జెట్ట మహేష్, లోడి ప్రదీప్, కూరెళ్ళ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ ఎవమ్ హరిత విద్యాలయ రేటింగ్ పై శిక్షణ



*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉపాధ్యాయులతో పర్యావరణరహిత ఆలోచనలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ ఎవమ్ హరిత విద్యాలయ రెట్టింగ్ పై ఆత్మకూరు(ఎం) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కొత్త మహదేవ్ రెడ్డి మాట్లాడుతూ “స్వచ్ ఎవమ్ హరిత విద్యాలయ రేటింగ్ 202526 సంవత్సరంగాను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలకు సంబంధించిన మోలిక వసతులైన త్రాగు నీరు, టాయిలెట్స్, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడం మొదలగునవి యాప్ లో నమోదు చేయవలసి ఉంటుందన్నారు. వాటి ఆధారంగా ప్రతి పాఠశాలకు మార్క్స్ రేటింగ్ ఇవ్వబడుతున్నదని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ యం లింగస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ రావు, ఏ.వెంకట్ రెడ్డి, పి.వెంకట్ రాం రెడ్డి, యం.పద్మ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బీజేపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

*ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ మండల కేంద్రంలోని వైబిఆర్ గార్డెన్లో విస్తృత స్థాయి సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల సభాధ్యక్షులు సేవా పక్షం కన్వీనర్ లోడీ బద్రి గౌడ్ అధ్యక్షత వహించగా, బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17 జన్మదినం పురస్కరించుకొని అక్టోబర్ 2 లాల్ బహదూర్ శాస్త్రి జన్మదినం వరకు పక్షం రోజులు సేవా పక్షం కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య, జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి, బొబ్బలి ఇంద్రారెడ్డి, దయ్యాల కుమారస్వామి, బండారు సత్యనారాయణ, బిజెపి నాయకులు రాగటి మచ్చగిరి, బండ సోమయ్య, సూదగాని శ్రీహరి, లోడి వెంకటయ్య, బూడిది నరసింహ, గజ్జెలి మధు, ఆంబోజు ఆంజనేయులు, లోడి మహేష్, బండారు సాయి, ఎడ్ల అనిత, వరలక్ష్మి ౖ, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెంచీల వితరణ

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

మండలంలోని రాయిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తరగతి గదిలో కింద కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థుల సమస్యను గుర్తించి రాయిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ పంజాల వెంకటేశం గౌడ్ సహకారంతో రూ.30,000 వేల విలువ గల డబుల్ డెస్క్ బెంచెలను శనివారం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కొత్త మహాదేవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పంజాల వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే భావితరానికి భవిష్యత్తు అని , విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

*వలిగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



:శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ 2025 అధ్యక్షులుగా బచ్చు శ్రీనివాస్ ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నాకు ఈ విధమైన అవకాశాన్ని కలి ్పంచిన శివాజీ యువజన సంఘం సభ్యులందరికీ ధన్యవ ాదాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా మైసొల్ల రాంనర్సు, ప్రధాన కార్యదర్శులుగా మైసొల్ల శ్రీకాంత్, రేగురి అమరేందర్, కుంబం వెంకటరమణారెడ్డి, కోశాధికారిగా మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, ఉపాధ్యక్షులు గా కూర వెంకటేష్,బుంగమట్ల శ్రీకాంత్, దంతూరి అరుణ్ కుమార్, కీర్తి వెంకటేష్, మైసొల్ల ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, అప్పిశెట్టి సంతోష్,గంగాధరి దయాకర్, పిట్టల ఋషికేశవులు, మైసొల్ల రమేష్, మత్స్యగిరి, నీరుడు కృష్ణ ప్రసాద్, దోగిపర్తి సంతోష్, బుంగమట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుందాం

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా పార్టీ మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కన్వీనర్ పసులాది రామచందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని, దాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటాలని, స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరాలు, ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బోయపల్లి గోపాల్ రెడ్డి, మండల కో కన్వీనర్ లు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాంపల్లి రేణుక, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బాల్య నాయక్, కార్యదర్శులు మోటే మహేష్, గాడి రమేష్, మహిపాల్, సీనియర్ నాయకులు ముస్కె సుధాకర్ రెడ్డి, బిట్ల రవి, కడెం పాండు రంగం, ఎరుకల యాదగిరి గౌడ్, ఎరుకల దర్శన్ గౌడ్, కుర్మిండ్ల భాస్కర్ గౌడ్, బానోతు రవి, బానోతు బుచ్చ నాయక్, మోతే కుమార్, బ్రహ్మాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.






## కేబుల్ ఆపరేటర్ల వైర్లను తొలగించవద్దు

### డివిజన్ అధ్యక్షుడు రేగురి రాము

వేములపల్లి ,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న కేబుల్ ఆపరేటర్ల వైర్లను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం సరికాదని మిర్యాలగూడ డివిజన్ కేబుల్ ఆపరేటర్ డివిజన్ అధ్యక్షుడు రేగురి రాము అన్నారు. శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్కులో కేబుల్ ఆపరేటర్ ధర్నాలు పాల్గొనడానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ధర్నాగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరముల నుండి కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వాలకు, ప్రజలకు వారదులుగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇంటర్నెట్ సహాయంతో ప్రజల ఇక్కట్లను ప్రభుత్వానికి తెలియజేయడానికి కేబుల్ ఆపరేటర్ల సహాయం ఎంతో ఉందన్నారు. ఇంటర్నెట్ లేనిదే ప్రభుత్వాలు ఎటువంటి కార్యక్రమాలు చేయలేరని చేసిన ప్రజల్లోకి తీసుకెళ్లలేరని గుర్తించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులు వాగ్దానం చేసిన పనులు ప్రతినిత్యం ప్రజల్లోకి



తీసుకెళ్లడమే మా కేబుల్ ఆపరేటర్ల పని అని అన్నారు. కేబుల్ ఆపరేటర్లు ప్రభుత్వ సహాయాలు పొందలేదని అడగబోమని అన్నారు. ప్రభుత్వ సహాయం పొందని ఏకైక సంస్థ కేబుల్ ఆపరేటర్లది నని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు పోల్కు పోలుకు మధ్యన ఉన్న కేబుల్ ఆపరేటర్ల, ఇంటర్నెట్ వైర్లను తొలగించడం ఆపి ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యన ఉన్న అనుబంధాన్ని కట్ చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమం లో గంజి శ్రీను, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగ ఆంజనేయులు, యాదాద్రి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో పేదల న్యాయం

మాడుగులపల్లి, సెప్టెంబర్ 13ప్రభాత వార్త



కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిజమైన పేదలకు, లబ్ది చేకూరనుందని,గ్రామాల లో ఇండ్లు లేని పేదలకు, ప్రభుత్వం ఏర్పడిన రెండేండ్ల లోనే,పేదలకు సొంత ఇంటి కలను, నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,గజాలపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల నాగచారి అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కొప్పుజు విజయకుమారి,ఇంటి నిర్మాణ పనులను ప్రారంభం కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, పొలాగాని సైదులు, ఉగ్గిడి సత్యనారాయణ,, మాజీ సర్పంచ్ భారీ కొండయ్య, సింగం కార్తిక్, రామ్మూర్తి, మోహన్, ఖాసి, వెంకటయ్య, ప్రభాకర్ గ్రామ కార్యదర్శి శ్రవణ్ రెడ్డి తదితరులున్నారు.

## పెన్షన్ల పెంపుపై పోరు ఉధృతం చేస్తాం

. మిర్యాలగూడ. ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాతీయ సామాజిక ( చేయూత)పెన్షన్ల పెంపు పై నిరక్ష ్యల్ల చేస్తే పెన్షన్ దారులతో కలిసి పోరు ఉధృతం చేస్తామని మహాజన సోషలిస్టు పార్టీ ( ఎం ఎస్ పి ) జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు. శనివారం స్థానిక ఆర్య సమాజ్ మందిరంలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సంఘం పట్టణ అధ్యక్షులు ఉబ్బపల్లి రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ంలో అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న పెన్షన్ల పెంపు హామీని అమలు చేయడంలో నిరక్ష ్యల్ల వహిస్తుందని, అందులో భాగంగానే నిర్దేశించిన మేరకు ఈనెల 15న తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పెన్షన్ దారులకు మొండి చేయి చూపిస్తున్న కాంగ్రెస్



ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, విహెచ్పిఎస్ కార్యనిర్వాక అధ్యక్షులు హైమద్ ఖాన్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మోహన్, దైద శ్రీనివాస్, వెంకట్, శరత్, మదన్ నాయక్, సైదులు, నరసింహ, అప్సర్, సుధాకర్, విజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే ధ్యేయంసమస్యల పరిష్కారమే లక్ష్యం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి సహకారంతో 20వ వార్డు రెడ్డి కాలనీ సమస్యల పరిష్కారమే తన లక్ష ్యంగా పనిచేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. వర్షానికి రోడ్లు దెబ్బతిన్న విషయాన్ని ఎమ్మెల్యే బిఎల్ఆర్ దృష్టికి తీసుకు వెళ్ళగా, శనివారం గుంతలు పూడ్చినట్లు పేర్కొన్నారు. త్వరలో లింకు రోడ్లన్ని సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యేని కోరగా, వరద కాలువ నిర్మాణం పూర్తికాగానే సిసి రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా ట్రాన్స్ఫార్మరు మార్పించిన ఎమ్మెల్యే కు వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి వెంకటరెడ్డి, మందడి రవీందర్ రెడ్డి, ఓరుగంటి శివ, సముద్రాల మదన్, రాజా, శ్రీనివాస్, కరుణాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోరాట యోధుల స్ఫూర్తితో బలమైన పోరాటాలు

.. అంతిమ యాత్రలో పాడే మోసిన జూలకంటి రంగయ్యకు కన్నీటి వీడ్కోలు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

పీడిత ప్రజల కోసం ఆనాడు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుల త్యాగాల వృధా కానీవ్వమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య అంతిమ యాత్ర శనివారం మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామంలో నిర్వహించారు. ముందుగా రంగయ్య పార్ధిహద్నేహ పై ఎర్ర జెండా కప్పారు. పాడే మోసి నివాళ్ళు అర్పించారు. నియోజక వర్గ వ్యాప్తంగా కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై నివాళ్ళు అర్పించారు.సభలో రంగారెడ్డి మాట్లాడుతూ భూస్వాములు, రాజాకార్లు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటాలు సాగించాలని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక చోట్ల జరిగిన పోరాటాలలో కన్నెకంటి రంగయ్య ప్రత్యక్షంగా పాల్గొని పేదల సమస్యలు పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. అజ్ఞాతం, జైలు జీవితాలను గడిపి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల పక్షాన పోరాటాలు చేశారన్నారు. పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తు చేశారు. నాటి ఉద్యమంలో రంగయ్య ధైర్య శాలీగా వ్యవహరించేవారని ప్రతి పోరాటంలో ఆయన ముందుండి నడిపేవారేని చెప్పారు. రంగయ్య చూపిన మార్గంలో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల పక్షాన పోరుబాట సాగించాలని అప్పుడే అమరులకు నిజమైన నివాళులు అని



అన్నారు.రంగయ్యకు పలువురులు నివాళులు రంగయ్య మృతి పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు నివాళులు అర్పించారు. సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఫోన్లో సంతాపం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్షీ ్మనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మూడవత్ రవి నాయక్, చౌగాని సీతారాములు, డా.మల్లు గౌతమ్ రెడ్డి, అయూబ్, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయీద్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి. తల కొప్పుల సైదులు.గుండు నరేందర్, లింగయ్య. చెరుకూరు కోటేశ్వరరావు. సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, గోవర్ధన, రామచంద్ర, రమేష్, కరిమున్నిసా సంతాపం ప్రకటించారు.

## ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తిరుమలగిరి అశోక్, పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ 50 ఏండ్లుగా రాజీలేని పోరాటం చేస్తున్న యోధుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల సాధనకు చేస్తున్న ఉద్యమానికి బీసీ లంతా ఐక్యత చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వరరావు, వెంకటేష్ గౌడ్, గంగాధర్, నరేష్, శంకర్, ప్రసాద్, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు



## రైతాంగ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ సిపిఐ

మిర్యాలగూడ. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బీజేపీ వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండల పరిధిలోని యాదగిరిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాలలో భాగంగా శనివారం రాములు స్మారక స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి భుక్తి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటాన్ని, బిజెపి మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. 4500 ల మంది ప్రాణత్యాగాలు చేసి 10 లక్షల ఎకరాలభూమిని పంచిన ఘన చరిత్ర సాయుధ పోరాటానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి. మండల కార్యదర్శి లు జిల్లా యాదగిరి. పోలిపల్లి ఉదయ్ కుమార్.రైతు సంఘ నాయకులు బిల్లా కనకయ్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్.గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ డిహెచ్పిఎస్ నియోజకవర్గం నాయకులు వల్లంపట్ల వెంకన్న. గూగుల్ యాదగిరి.మహిళా సమైక్య నాయకురాలు ఎర్రబోతు పద్మ, శాంతి ఎస్కే షమీం, గువ్వల మట్టయ్య, శ్రీనివాస్ రెడ్డి, సులోచన తదితరులు పాల్గొన్నారు.



# ప్రహారీ గోడలు లేకపోవడంతో కరువైన రక్షణ

## అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్న ఆకతాయిలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

నేరేడు చర్లలో పలు ప్రభుత్వ కార్యాలయాలకు విద్యాలయాలకు ప్రహరీ గోడలు లేకపోవడంతో రక్షణ కరువై పలువురు పలు రకాలుగా వినియోగించుకుంటున్నారు, స్థానిక





మండల వనరుల కేంద్రం, చింతబండ ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవడం పట్టణానికి చివర ఉండడంతో పనివేళ తర్వాత వివిధ రకాలుగాఉపయోగించుకుంటున్నారు, వర్షాకాలంలో కార్యాలయ పాఠశాల ఆవరణ మొత్తం బురదమయంతో నిండి ఉంటుంది, అంతేకాకుండా పాములు తేళ్లు పలు రకాల విషపురుగులు కార్యాలయంలోకి తరగతి గదుల్లోకి జోరబడే ప్రమాదం ఉంది, రాత్రి సమయంలో ఆకతాయిలు మద్యం సేవించడానికి ఉపయోగించుకుంటున్నారు, ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మిస్తున్నారు కానీ వెంటనే ప్రహరీ గోడలు నిర్మాణం చేపట్టకపోవడంతో భవనాలకు రక్షణ కరువు కావడమే కాకుండా కార్యకలాపాలకు కూడా అంతరాయం ఏర్పడుతుంది, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ భవనాలకు ప్రహరీ గోడ



నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రక్షణ కల్పించాలని స్థానికులుకోరుతున్నారు

## రోడ్డు రవాణా కార్మికుల ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి

*హుజూర్‌నగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :*

ఈనెల 19న సూర్యాపేట జిల్లా నూతనకల్ పట్టణం లో జరిగే ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మొదటి మహాసభలను జయప్ర దం చేయాలని సిఐటి యు అనుబంధ ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రై వర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కన్వీనర్ గండు ఉపేందర్ పిలుపు నిచ్చా రు. శనివారం హుజూర్ నగర్ పట్టణం లో ని పాతబస్టాండ్ సెంటర్లో డ్రైవర్ల తో నిర్వహించిన సమావేశంలో మహాసభ కరప త్రాలను పంపిణీ చేసిన అనంత రం ఆయన మాట్లాడుతూ ప్రస్తు తం రోడ్డు రవాణా సంబంధించి న డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగిపో తున్నాయని అలాగే ఇన్సూరెన్స్ ఖర్చు లు పెరిగి ఆటో, ఇతర ప్రైవేట్ వాహనాలు నడపడం కష్టంగా మారిందన్నారు. ప్రభు త్వం రవాణా సంక్షేమంలో భాగంగా ఆటో డ్రైవర్ల సమస్య లు పరిష్కరించాలని కోరారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రూ 12 వేలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా మహా సభలకు పెద్ద ఎత్తున డ్రైవర్లు కార్మికులు పాల్గొని విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామాల అనిల్ కుమార్, తండు వినోద్, విజయ్ కుమార్, సంపంగి చందు రఫీ, వెంకటేష్, శివ తదితరులు పాల్గొ న్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త :*


హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో చిరు వ్యాపారులు నిర్వ హించుకునే ప్రతి ఒక్కరూ ట్రాఫి క్ ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని పట్టణ ఎస్ ఐ బండి మోహన్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరీగ అశోక్ లు అ న్నారు. హుజూర్ నగర్ పట్టణం లోని టౌన్ హాల్ లో పట్టణ ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫ్రూ ట్స్ చిరు, పెట్టి వెండర్స్ యూని యన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ని యంత్రణ కొరకు



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనకు లోబడి ప్రజ లకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తమ జీవనోపాధి వ్యాపారాలు చేసుకోవాలని వీధి వ్యాపారులను రూల్స్ అతిక్రమి స్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి నియోజక వర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువ య్య, బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, మండల అధ్య క్షుడు మేళ్ళచెరువు ముక్కంటి పట్టణ అధ్యక్షులు పాశం రామ రాజు యాదవ్ నాయకులు చిం తకాయల రాము యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా, గౌని లింగ రాజు, తీ వేంకటేశ్వర్లు, షేక్ ఉస్మా న్, లలిత, రమణ నాగమణి తది తరులు పాల్గొన్నారు

## దివంగత అరుణ నేత్రాల దానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాత వార్త:*



హుజూర్ నగర్ పట్టణం కు చెందిన మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దివంగత గెల్లి అప్పారావు సతీమణి గెల్లి అరుణ శనివారం మృతి చెందారు. పట్టణ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ల ఆధ్వర్యంలో చనిపోయిన గెల్లి అరుణ నేత్రాలను కుమారుడు ౼రవి అనుమతి తో డైమండ్ నేత్ర నిధికి దానం చేయగా డాక్ట ర్ రమేష్ నేత్రాలను సేకరిం చారు డాక్టర్ రమేష్ మాట్లాడుతూ చనిపోయిన ఒకరు అందించే రెండు నేత్రాల దానంతో 4 గురికి కంటి చూపు ను ప్రసాదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారా వు , వీరవల్లి వెంకటేశ్వర్లు , ఉప్పల వెంకటే శ్వర్లు, .పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి ప్రవళిక హరీష్,కొండాలీల,రైస్ మిల్ల ర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్షీ ్మ నరసింహారావు నాగేశ్వరరావు, జెడ్ సి రామ్ నరేష్ బూరుగు శ్రీనివాస రావు దోర్నాల దయాకర్ పెం డ్యాల నాని, గెల్లి రంగారావు, విద్యా సాగర్ దయాకర్, కొత్త కళావతి, వంకా యల పద్మావతి, కరాలపా టి ఈశ్వరమ్మ, పి.సోమలక్షి ్మ దయానంద్ లు పాల్గొన్నారు.

## సురవరం సంతాప సభను జయప్రదం చేయాలి



*.హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 13,ప్రభాత వా*

సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ అన్నారు. శనివారం అమరవరం గ్రామంలో సుధాకర్ రెడ్డి సంతాప సభ సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సురవరం సుధాకర్ రెడ్డి తన పూర్తి జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఈ నెల 16 వ న కోదాడలోని కాశీనాథ్ ఫంక్షన్ హాల్ లో సుధాకర్ రెడ్డి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సంతాప సభకు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, అమరవరం శాఖ కార్యదర్శి పడిగపాటి సైదిరెడ్డి,శ్యామ్ సన్, పగిళ్ల సుందరయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.




## ఓపెన్ టెన్త్ ఇంటర్ లకు ఈనెల 18 వరకు చివరి అడ్మిషన్లు



*నేరేడుచర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవా*

రాష్ట్రప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ“ద్వారా అందిస్తున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ లో కు ఈనెల 18 వరకు అడ్మిషన్ల చివరి అవకాశమని నేరేడుచర్ల పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు కేంద్రం కోఆర్డినేటర్ బట్టు మధు తెలిపారు, శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీఎంలు సమబావన సంఘాల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ఇంటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఓపెన్ టెన్త్ ,ఇంటర్ లో చేరుటకు ఎటువంటి లేట్ ఫీజు లేకుండా చివరి అవకాశం ఈనెల 18 వరకు ఉన్నందున కేంద్రం నందు అధిక సంఖ్యలో ప్రవేశాలు జరిగే విధంగా సహకరించాలని, సంబంధిత సమభావన సంఘాలగ్రూపుల సభ్యులు గ్రామాల లో అర్హత గలవారు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు, అనంతరం ఓపెన్ స్కూల్ పోస్టర్లు, కరపత్రాలు అందించారుఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయులు అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎన్ నరసింహారావు, సోమవారం సంఘాల సిసి ఎం ఎల్లయ్య వి రాధిక ఎం సుగుణ కే నాన్సీ ఎస్ మాధవి ఎల్ రేణుక నాగలక్ష్మి ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## 15న ఆసరా పెన్షన్ల పెంపునకు తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*




ఆసరా పెన్షన్లు పెంపు కొరకు ఈనెల 15న ఎమ్ ఆర్ పి ఎస్ విహెచ్ పిఎస్ ఆద్వర్యం లో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి ను విజయవంతం చేయాలని మండల ఎంఆర్ పి ఎస్ అధ్యక్షులు యడవల్లి అరుణ్ కుమార్ శనివారం కోరారు,ఈ ముట్టడికు గ్రామాలలో , పట్టణాలలో ఉన్న వికలాంగులు వితంతువులు వృద్దులు ఒంటరి మహిళా లు అందరూ భారీ ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మచ్చ శీను , పల్లె వెంకయ్య సీతయ్య సాయి శ్రీను వెంకన్న చంద్రయ్య సత్యం శ్రీను శాంతమ్మ చిన్నమాయి పాల్గొన్నారు

## అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

ఊర చెరువుల్లో దొంగతనంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల మత్స్య సహకార సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య అన్నారు నేరేడుచర్ల లో , నరసయ్యగూడెంలో చేపల దొంగలు అక్రమంగా చేపల వేట చేస్తుండడంతో శుక్రవారం నాడు ఐదుగురిని, శనివారం నాడు ముగ్గురిని పట్టుబడి చేసి పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశామని, సొసైటీ ఆదినంలో ఉన్న చెరువుల్లో అనుమతి లేకుండా చేపల వేట చేసిన ఎవరైనా చర్యలు తప్ప ఉన్నారు లక్షల రూపాయలు వెచ్చించి చెరువులను కాపాడుకుంటుంటే, ఇప్పటికే వరదలు వచ్చి మచ్చ సంతథ పోతుంటే చేపల దొంగలతో మరింత నష్టం జరిగే అవకాశం ఏర్పడిందని. అధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

# ఉత్తమ ఉపాధ్యాయులతో మరింత బాధ్యత పెరిగింది

- ఉత్తమ ఉపాధ్యాయులతో మరింత బాధ్యత పెరిగింది
- విద్యతోపాటు మోరల్ వాల్యూలను బోధించాలి
- ఎంఈఓ చందా రమేష్ విధి నిర్వహణ భేష్
- ఉత్తమ ఉపాధ్యాయుల సత్కారంలో జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ



రాజాపేట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికతో మరింత బాధ్యత పెరిగిందని తరగతి గదులలో విద్యతోపాటు విద్యార్థులకు మోరల్ వాల్యూలను బోధించాల్సిన అవసరం ఏర్పడిందని, క్రీడలలో కూడా విద్యార్థులకు ప్రాధాన్యం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ కోరారు. శనివారం రాజపేట మండల కేంద్రంలోని. ఎన్.కె. ఫంక్షన్ హాల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సత్కార అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థుల అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు ఒక మొక్కను నాటి సంరక్షణ చేయాలని కోరారు. ఎంఈఓ చందా రమేష్ కోరిక మేరకు ఇతర మండలాల నుండి ఉపాధ్యాయులను ఖాళీ పోస్టులలో బదిలీ చేసనున్నట్లు హామీ ఇచ్చారు. ఎంఈఓ చందా రమేష్ వృత్తి పట్ల నిబద్ధత తో రాజపేట మండలం జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిందని కితాబిచ్చారు. కార్యక్రమం విజయ వంతంపట్ల ఎంఈఓ చందా రమేష్ పాల్గొన్న వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. కోరిన వెంటనే కాళీ పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇచ్చిన డీఈవోకు మండల పక్షాన కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు డిఇఓను సత్కరించారు. కార్యక్రమానికి ప్రారంభంలో సరస్వతీ మాత, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాల లు వేశారు జ్యోతి ప్రజ్వలన చేశారు. రాజపేట మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యారంగం లో ఇతర విభాగాలు సేవలందిస్తున్న మొత్తం 20 మందిని ఎంపిక చేసి వారిని చేనేత శాలువ, జ్ఞాపక, పూలమాలలు, పుష్పగుచ్ఛం లతో మండ ల విద్యాశాఖ తరఫున ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందిం చారు. ఎల్.రవీంద్రారెడ్డి, ఎస్. నవీన్ కుమార్, ఆర్.అపర్ణాద, పి. రాంప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, పి. మధు, టి. శ్రీహరి, జి. రవళి ,ఎస్. సరిత, ఎస్.ఝాన్సీ రాణి ,పి. నర్సిరెడ్డి, కె. ప్రజ్ఞ, సిహెచ్. సంతోషి కుమారి, ఎన్. నర్సింలు , టి. ఉమా, పి. మల్లారెడ్డి, ఎం. నరేష్, బి. సైదులు , వై. ఉమారాణి, టి. సంధ్యారాణి లు సత్కారం పొందారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, గురుకుల ప్రిన్సిపల్ సుధాకర్ రావు, రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులు అమరేందర్ రెడ్డి, సుబ్బరాజు గౌటె బాలరాజు, జానయ్య, సత్యానంద్ మహేందర్‌నాగరాజు, అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, నాయకులు, విద్యా అభిమానులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఎంఈఓ చందా రమేష్ స్ఫూర్తి అన్నారు. భోజన వసతి కల్పించిన గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్ పద్మ దంపతులకు కృతజ్ఞతలు చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపణి

ఆలేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేట కు చెందిన కుళ్ళ బీరయ్య ఇటీవల మృతి చెందడంతో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత సహకారంతో శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ అధ్యక్షతన మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, జర్నలిస్టు కూళ్ల సిద్దులు, వట్టిపల్లి సిద్ధి మల్లయ్య, కూళ్ల సిద్దులు. వట్టిపల్లి సిద్ధిరాజు, కూళ్ల బిక్షపతి, వట్టిపల్లి లక్ష్మణ్, కూళ్ల జహంగీర్, చంద్ర శేఖర్, కాసుల భాస్కర్, యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, వట్టిపల్లి వినయ్, ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు ఊత పవన్. నీలం కార్తీక్. తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

తెలంగాణ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 13 , ప్రభాతవార్త:





తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాందున అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, రాబోయే రెండు రోజులు పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీచేసిందని చెప్పారు. అకాల వర్షాలతో మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధుల బారినపడకుండా ప్రజలకు వైద్యులు అన్నీ రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండాలని అన్నారు. ఇళ్ళలో కి దోమలు రాకుండా ఉండేందుకు కిటికీలకు స్క్రీన్‌లు అమర్చుకోవాలని, నిద్రించేటప్పుడు దోమ తెరలు ఉపయోగించాలని ప్రజలకు అవగా హన కల్పించాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల లో నీరు నిల్వ కాకుండా, నీరు నిల్చే పాత సామానుల ను, డ్రెయిన్‌లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మరో వారం రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఎంఎండ్‌హెచ్ఓ డా. మనోహర్, డా. హరీష్, గౌరాయిపల్లి డా. శాలిని, మల్లాపూర్ డా. మూల్యాంక, వంగపల్లి డా. నీలిమ, చోల్లేరు, ఎం, ఎల్, హెచ్, పి లావణ్య, గుండ్లపల్లి, అశ్విని, సి హెచ్ ఓ వెంకటయ్య, పి హెచ్ సి, సక్కుబాయి, సూపర్ వైజర్ హేమలత హోమి యో పర్మాసిస్ట్ మమత, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

రాజాపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా రాజపేట మండలంలో విజయవంతం చేయాలని బిజెపి రాజపేట మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ కోరారు. శనివారం రాజపేట మండలం సేవా పక్షం కన్వీనర్ బూరుగు శేఖర్‌రెడ్డి అధ్యక్షతన మండల కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఎగరవేయడం, మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడడం ఆత్మ నిర్భర్ భారత్ వికసిత్ భారత్ ఆపరేషన్ సిందూర్ స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరం, పేదలకు, వికలాంగులకు సహకరించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి సేవాపక్షం విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన కార్యాచరణను గురించి సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, కార్యక్రమ కో కన్వీనర్ మార్కశివ, బూరెల శ్రీవాణి, ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, బొంగోని నరసయ్య, సాధన బోయిన శంకర్, లక్ష్మణ్, ముత్యం రాజు, నవీన్ బండి, సిద్ధులు, చిగుళ్ల బీరప్ప, చంద్రం, శ్రీశైలం, ఉప్పరి మల్లేశం తదితరులున్నారు.

## ఆరుట్ల దంపతులు నేటి యువతకు ఆదర్శం

ఆలేరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పెద్ద ఎత్తున పోరాటాలు సాగించిన ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి దంపతులు నేటి యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఆరుట్ల దంపతుల స్థూపాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో విరోచితంగా పోరాడి ఎంతోమంది పేదలకు భూమి పంపిణీ చేసిన ఘనత ఆరుట్ల దంపతులకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐగ్రామ శాఖ కార్యదర్శి పున్నబోయిన రవి, నాయకులు పోతు ప్రవీణ్, ఆంజనేయులు, గ్యార బిక్షపతి, మల్లయ్య, రాములు, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, రాజయ్య నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీపడడమే రాజ మార్గము : జడ్జ్ స్వప్న

నిడమనూరు, ప్రభాతవార్త:

సెప్టెంబర్13 మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు లో శనివారం నేషనల్ లోక్ అదాలత్ పురస్కరించుకొని జడ్జిగి.. స్వప్న ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని హితవు పలికారు. లోక్ అదాల ద్వారా1, రాజీ పడిన కేసులు 27 2. నేరం ఒప్పుకొన్న కేసులు126 3. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు522 4.పిట్టి హ్యూమన్ సెన్స్ కేసులు702 మొత్తం. కేసులు1377 పరిష్కరించబడినవి. ఈ కార్యక్రమంలో ఏజీపీ బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన్న వీరయ్య, సతీష్, మట్టయ్య, వినోద్, వెంకన్న నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి పలు సేవా కార్యక్రమాలు

మోటకొండూర్ సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

మోటకొండూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో పలుసేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బిజెపి సేవాపక్షం జిల్లా కన్వీనర్ పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం లో సేవా పక్షం మండల కన్వీనర్ గాజుల ప్రవీణ్ గౌడ్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచనాదినోత్సవం తో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలో పలు సేవా కార్యక్ర మాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఎగరవేయాలని. తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి ఎన్నికల మండల ప్రబారి బంధారపు లింగస్వామి, తండ కృష్ణ, సుల్తాన్ మహేందర్, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లోకదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి, సెప్టెంబర్ 13. ప్రభాతవా

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సివిల్ కోర్టుజడ్జి శ్రీ గౌస్ పాషా కక్షి దారులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నచిన్న తగాదాలతో ఆవేశంతో ఘర్షణలు పడి కొట్టుకొని కేసు లకు రావడం వల్ల ఇరు పక్షాల వారు ఆర్థికంగా మానసికంగా నష్టపోయి కృంగిపోతారని అన్నారు అందుకే గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కేసులను త్వరగా పరిష్కారం చేసి వారి ఆర్థిక భారాన్ని వాళ్ళ సమయాన్ని వాళ్ళ మానసిక స్థితిని కాపాడేందుకు కృషి చూస్తున్నామని అన్నారు. అదేవిధంగా కోర్టులో గెలిస్తే ఒక్కరే గెలుస్తారని అదే రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇద్దరు గెలుస్తారు అని చెప్పారు. లోకదాలత్ కార్యక్రమంలో కేసుల



పరిష్కారానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా లోకదాలత్ కార్యక్రమానికి కోర్టుకు హాజరైన కక్షి దారులందరికీ భోజనం మంచినీరు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్, వైస్ ప్రెసిడెంట్ కె వెంకటేశ్వర్లు సెక్రటరీ ఎం రవి కుమార్ ట్రెజరర్ బి సతీష్ వజీర్ నాగరాజు చంద్రమౌళి శ్రీనివాస్ మరియు తుంగతుర్తి నాగరం సిఐ , ఎస్ఐలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మెయిన్ రోడ్డు గుంతలపై తక్షణమే అధికారులు స్పందించాలి

తుంగతుర్తి, సెప్టెంబర్ 13. ప్రభాతవార్తతుంగతుర్తి

మెయిన్ రోడ్డు పై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బారాసోసియేషన్ అధ్యక్షుడు అన్నపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. శనివారం మెయిన్ రోడ్డు పై ఏర్పడిన గుంతల వద్ద నిలబడి నిరసన తెలుపుతూ మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల మయంగా మారిన రోడ్డు వాహనదారులను ఎత్తి వేతలతో నడుము డిస్కులు దెబ్బ తిని నడుము నొప్పి బారిన పడుతున్నారని ఈ విషయంపై తాను గతంలో లిఖితపూర్వక ఫిర్యాదులు చేశానని అన్నారు. తమ ఫిర్యాదుల ఫలితంగావెంటనే రోడ్డు మరమత్తులు చేయాలనీ ఆదేశించారని రోడ్డు పరిశీలనకు ఎగ్జిటివ్ ఇంజనీర్ సూర్యాపేట జిల్లా , డి ఈ, ఏఈ , అధికారులు ఈ నెల 3 వ తారీఖున బహిరంగ విచారణ చేశారు అని



అన్నారు. నాలుగు రోజుల్లో పని ప్రారంబం చేస్తామని చెప్ప డం జరిగిందని అన్నారు.ఏ రోజు ఫోన్ చేసిన రేపు చేస్తామని చెబుతున్నారనికానీ చేయడం లేదని అన్నారు. అందుకే ప్రభుత్వానికి మరోకసారి విజ్ఞప్తి చేస్తున్నామని వెంటనే పనులు ప్రారంబించాలని అధికారులను డిమాండ్ చేశారు . తుంగతుర్తి మెయిన్ రోడ్డు విషయాన్ని మరో మారు రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉమ్మడి జిల్లామంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తోపాటు, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

జిల్లాలో 16ప్రభుత్వ శాఖల్లో దీర్ఘ కాలికంగా పని చేస్తున్న 1404 మంది ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వక పోవడం తో ఎవ్వరికీ చెప్పిన లాభం లేక ఆత్మ హత్యలకు పాల్పడే పరిస్థితి దాపురించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారుచిరు ఉద్యోగం, చాలి చాలని వేతనాలు, నెలల తరబడి బకాయి వేతనాలు, అద్దెలు చెల్లించ లేక, పిల్లల ఫీజులు కట్టలేక, ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యం అందించే పరిస్థితి లేక మానసికంగా కుంగిపోయే పరిస్థితులు ఏర్పడి ఆత్మా హత్యలు చేసుకుంటున్నారని అందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సోమిరెడ్డి రైలు కింద పడి చనిపోయినారనీ దీనిని ప్రభుత్వ మే బాధ్యత వహించాలని నెమ్మాది హెచ్చరించారుసోమిరెడ్డి సూసైడ్ నోట్ లో రాసిన లేఖ లో నా ఆత్మ హత్యకు వేతనాలు ప్రభుత్వం ఇవ్వక పోవడం వల్ల కుటుంబ ఆర్థిక



ఇబ్బందులు భరించలేక, మానిషికంగా కుంగి పోయి తప్పని పరిస్థితుల్లో మరణిస్తున్నానని చెప్పడం చూస్తే ఇంతకన్నా దౌర్భాగ్య పరిస్థితి ఏమి ఉందని నెమ్మాది అన్నారుసూర్యాపేట జిల్లాలో ఆరోగ్య మిత్రలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీరంగం రమేష్ సవంత్సర నుండి వేతనాలు రాక పోతే ఎలా బ్రతకాలో చెప్పాలని కలెక్టర్ ను అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి జిల్లాలో ఉందని, జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పక పోతే ఎవ్వరికీ చెప్పాలని నెమ్మాది ప్రశ్నించారు... జిల్లాలో ఉన్న మెడికల్ అండ్ హెల్త్ ఎమర్జెన్సీ సర్వీసులో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సీఐటీయూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం 8వ తేదీ నాడు గ్రీవెన్స్ డే లో వినతి పత్రం ఇచ్చినప్పుడు రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికి సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల 16 విభాగాలలో పని చేస్తున్న 1424 మంది ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల పి ఫ్, ఈ ఎస్ ఐ కట్టలేక జీవితాలు బజారు పాలు ప్రభుత్వమే చేస్తుందన్నారు..ఇప్పటికైనా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని నెమ్మాది కోరారు లేకుంటే కలెక్టరేట్ వద్ద నిరవధిక దీక్షలు చేస్తామని నెమ్మాది హెచ్చరించారు

## యూరియా కొరకు వర్షంలో తడుస్తూ

పెన్ పహాడ్, సెప్టెంబర్ 13( ప్రభాత వార్త )

మండలంలో రైతులు యూరియా కొరత కారణంగా కష్టాలను ఎదుర్కొంటున్నారు, దీని కోసం వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలలో నిలుచుంటున్నారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఈ ఖరీఫ్ సీజన్‌లో యూరియా సరఫరా సరిపోను లేదని రైతులు విమర్శిస్తున్నారు. యూరియా లభ్యతకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని, రైతులకు తగినంత ఎరువులు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షంలోనూ క్యూలురైతులు, ముఖ్యంగా ఖరీఫ్ పంటల నాట్లు వేసే సమయంలో యూరియా అవసరం ఎక్కువగా ఉండటంతో, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గొడుగులు, కవర్లు పట్టుకుని పిఏసిఎస్ కేంద్రాల ముందు క్యూలలో నిలుచుంటున్నారు.



## ఘనంగా “హిందీ దివస్“ వేడుకలు

పెన్ పహాడ్, సెప్టెంబర్ 13( ప్రభాత వార్త )

మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో హిందీ భాష దినోత్స వం పురస్కరించుకొని హిందీ భాష దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ భాష యొక్క ప్రాధాన్యతను గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థులు ప్రసంగించిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించినటువంటి సంస్కృతి కార్యక్రమాలు ప్రకృతి ఆఫ్ పోటీలు,పాటల పోటీలు మరియు టిఎల్ఎం ప్రదర్శన అద్భుతంగా కొనసాగింది. .ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఆసియా జాబిన్, హిందీ డిఆర్పి ఆనంద్ భాస్కర్, షాహిన్ సుల్తానా, టీచర్స్ ఎన్ సునీత, పి మనీ,పి భాగ్యలక్ష్మి , వి కళావతి, టి శ్రీలత, వై జానకి, కె జానకి, అమృతమ్మ, అకౌంటెంట్ ,క్రాఫ్ట్ ,కంప్యూటర్, మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, కేజీబీవీ పాఠశాల స్టూడెంట్స్ పాల్గొన్నారు

# సూర్యాపేట వార్త



## మహా ధర్నాను విజయవంతం చేయండి

మోతె.. సెప్టెంబర్ 13 ప్రభాతవార్త.



.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈనెల 15న జరగనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా నాయకుడు మారపంగు రామాంజి మాదిగ అన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్ పెంపు డిమాండ్‌తో మండలంలోని గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గురిజాల వెంకన్న, బొల్లికొండ వెంకన్న, బొర్ర సునీల్, గుల్ల ఎల్లయ్య, ములకలపల్లి శీను, దైద శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ సన్నాహాలు



జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్1:(ప్రభాత వార్త )

జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ భవనం స్థానంలో కొత్త భవన నిర్మాణంలో భాగంగా పాత భవనాన్ని కూల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, మార్కెట్ డైరెక్టర్ టీ. జలంధర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం. విక్రమ్, నిరంజన్, కుమార్, హరికృష్ణ, బి. శేఖర్, సైదులు, అలవాలా రమేష్, పాపయ్య, జలంధర్ గ్రామ పెద్దలు కె. వెంకటేశ్వర్లు, విజయ్, సత్తయ్య, వీరయ్య, మల్లయ్య, నరేష్, లింగయ్య, సతీష్, పూజారి ప్రవీణ్ శాస్త్రి మరియు ప్రజలు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

తుంగతుర్తి . సెప్టెంబర్ 13. ప్రభాతవార్త


ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ను ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని బి ఆర్ ఎస్ నాయకులు మట్టిపల్లి వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ పదివేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉండని వాటిని వెంటనే విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోతే ప్రైవేట్ కళాశాలలు బందుకు పిలుపునిస్తున్నాయని దీంతో పది లక్షల మంది విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది ఆవేద వ్యక్తం చేశారు. కనీసం రాష్ట్రంలో విద్యాశాఖ కు మంత్రిని కూడా నియమించకపోవడం ప్రభుత్వ అసమర్ధ పాలన కు నిదర్శనమని అన్నారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు.

# బలవంతంగా భూములను తీసుకుంటే సహించేది లేదు

**ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటాం**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రైతులను ఒప్పించకుండా విలువైన భూములను బలవంతంగా తీసుకోవడాన్ని చూస్తూ ఊరుకునేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చౌటుప్పల్‌లోని ఎస్ఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ట్రాపుల్ బాధిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డుకు అన్ని ప్రాంతాల్లో సమాన దూరంలో ఏర్పాటు చేయాల్సిన ట్రిపుల్‌ను ఒక్కో ప్రాంతంలో ఒక్కో తీరుగా భూ సేకరణ చేయడం సరికాదన్నారు. చౌటుప్పల్ పరిసర ప్రాంతానికి ఉత్తర, దక్షిణ భాగంలో 28 కిలో మీటర్ల దూరం తగ్గించి అలైన్‌మెంట్ క్రాసింగ్ చేశారని, బడా పారిశ్రామిక కంపెనీల మేలు కోసం అలైన్‌మెంట్ క్రాసింగ్ చేశారని, మిగతా ప్రాంతాల్లో 40 నుంచి 50 కిలో మీటర్లు తీసుకోవడం, చౌటుప్పల్‌లో కేవలం ఔటర్ నుంచి 28 కిలో మీటర్ల పరిధి తీసుకోవడంలో ఆంతర్యమేమిటన్నారు. దివీస్ కంపెనీని కాపాడటం కోసం అలైన్‌మెంట్ మార్పులు చేశారని ఆయన ఆరోపించారు. పేద రైతులు తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగించే వారి భూములను నేడు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయడే లక్ష్యంగా వారి పక్షాన ఉంటూ ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనన్నారు. ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసినప్పుడూ భూ సేకరణ అనేది రైతులకు నష్టం జరుగకుండా ఉండాలని, దివీస్ పరిశ్రమ మేలు కోసం పేదలను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. భూములు కోల్పోతున్నటువంటి రైతులకు భూమికి ఇవ్వాలని, భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ విలువను చెల్లించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు వారి పక్షాన సిపిఐ ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో భూ నిర్వాసితుల అఖిలపక్ష నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, పల్లె శేఖర్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, బచ్చనగోని గాలయ్య, కురుమిద్దె శ్రీనివాస్, దోనూరి నర్సిరెడ్డి, నడికుడి అంజయ్య, పగిళ్ల మోహన్‌రెడ్డి, బోరెం ప్రకాష్‌రెడ్డి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, పల్లె పుష్పారెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, ఆదిమూలం నందీశ్వర్, మునగాల రమణారెడ్డి, గాజుల భరత్, కొండూరు వెంకటేష్, ఊడుత రామలింగం, పల్లె మధుకృష్ణ, సందగళ్ల మల్లేశం, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, నీళ్ల భిక్షపతి తదితరులున్నారు.



# రాజీ మార్గమే రాజ్యమార్గం

**చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ వైష్ణవి మహంతి**

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

రాజీ మార్గమే రాజ్యమార్గమని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ వైష్ణవి మహంతి అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం చౌటుప్పల్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొన్నారు. సివిల్ క్రిమినల్ కేసులకు సంబంధించి మొత్తం 11562 కేసులు పరిష్కారం చూపారు. బ్యాంకులకు సంబంధించిన కేసులను సైతం పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలపతి, రాపోలు వేణు, అల్లి స్వాతి, జెల్లా రమేష్, జక్కర్తి శేఖర్, దేశగోని శ్రీశైలం, ఎండి.ఖయ్యూం పాషా, జ్యోతి, పూర్వ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, తాడూరి పరమేష్, పిట్టల భిక్షపతి, కానుగు వెంటకయ్య, బడుగు శ్రీకాంత్, ఎజీపి మక్తాల నర్సింహ, ఎపిపి ఖాజా నిజామొద్దీన్, సూపరిండెంట్ చంద్రిక, ఉమర్, ఖదీర్, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.



# బాలికల రక్షణ కోసం షీ టీం నిరంతరం పాటుపడుతుంది

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

బాలికలకు రక్షణగా షీ టీం పనిచేస్తుందని చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ ప్రభు చరణ్ అన్నారు. స్థానిక వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినీలకు షీ టీంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు మీకు ఎవరైనా ర్యాగింగ్, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే షీ టీంకు సమాచారం అందించాలన్నారు. షీ టీం ఎల్లప్పుడూ బాలికలకు రక్షణగా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దన్నారు. ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ బాలికలు చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సులాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ బార్గవ్, స్కూల్ చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయునీలు మన్నె శివరాణి, వాణి, శ్రీదేవి, అవనిజ, అలివేలు, సౌజన్య, సంధ్యారాణి, ఇందుశ్రీ, నోవాశ్రీ, వెంకటేష్, నరేష్, బిందు తదితరులున్నారు.




# గోవులను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ శివారులోని శ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయం వద్ద శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా పక్కా సమాచారంతో టిఎస్11యుడి 5600 డిసిఎంను తనిఖీ చేయగా అందులో అక్రమంగా 19 ఎద్దులు, 35 ఆవులతో కలిపి మొత్తం 54 పశువులను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ విషయంపై డ్రైవర్ నేనావత్ భాస్కర్‌ను విచారించగా రాజమండ్రి సంతలో కొనుగోలు చేసి బహదూర్‌పూరకు తరలిస్తున్నట్లు తెలిపారని, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ ఉపేందర్‌రెడ్డి తెలిపారు.



# జావిద్ పిహెచ్‌డి పట్టా పొందడం అభినందనీయం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

వేములపల్లి మండలకేంద్రానికి చెందిన డాక్టర్ షేక్ జావిద్ ముస్లింవాద సాహిత్యం-సామాజిక వాస్తవికతఅనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేసి ఈనెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం పట్టాఅందుకున్నారు. శనివారం మిర్యాలగూడ ముస్లీం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మస్జీద్ సరాయే మీరాలంపూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ బాధ్యులు ఖాజా హమీదొద్దీన్,ఎండి అస్లాం, ఎండి అయాజ్, ఎండి నాహిద్‌లు మాట్లాడుతూ జావిద్ పిహెచ్‌డి పట్టా పొందడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు జహంగీర్‌అలీ,ఎంఎ మన్నాన్, కైసర్, ఎండి జానీ, ఫర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్,మహిమూద్‌అలీ, అరీఫ్‌అలీ, ముజీబ్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఈ నెల 19న నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా నాలుగో మహాసభల వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందన్నారు. వారి సంక్షేమానికై తమ సంఘం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి.పాషా, గుణగోని రాములు, కలకుంట్ల శివకుమార్, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బండారు నర్సింహా, తూర్పునూరి మల్లేశం, స్వామి, ఉష్కాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లమల్ల కృష్ణారెడ్డి


**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మొగుదాల యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకయులు ఉప్పరగోని అంజయ్య తల్లి ఉప్పరగోని నర్సమ్మలు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆయా కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. యాదయ్య కుటుంబానికి రూ.25 వేలు, నర్సమ్మ కుటుంబానికి రూ.20 వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య, చిలువేరు నర్సింహా, బైకని నరేందర్, మాజీ ఉప సర్పంచు మైలారం రాములు, మినుగు గోపాల్ తదితరులున్నారు.

# సొంత నిధులతో వీధి దీపాల ఏర్పాటు

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన నలపరాజు స్వామి గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి తనవంతుగా సమకూర్చిన వీధి దీపాలను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల గోపాల్, గుండె శ్రీశైలం, మాజీ ఎంపిటిసి ఈసం యాదయ్య, తంగళ్లపల్లి అనంతచారి, శేఖర్, సత్యనారాయణ, వీరమళ్ల గోపాల్, జంగయ్య, చిలకరాజు మల్లేశం, శ్రీశైలం తదితరులున్నారు.

## కో ఆపరేటివ్ బ్యాంకులో మొబైల్ బ్యాంకింగ్ సేవలు పోలా శ్రీనివాస్ సొసైటీ చైర్మన్



భువనగిరి రూరల్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

:యాదాద్రి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వ సభ్య సమావేశము రెండవ వార్షిక నివేదిక భువనగిరిలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పోల శ్రీనివాస్ మాట్లాడుతూ సొసైటీ స్థాపించిన రెండు సంవత్సరముల కాలములోనే రూ. 116.18 లక్షల వాటాధానం,1350.60 లక్షల డిపాజిట్లు సమీకరించడం జరిగినదన్నారు. అప్పులు రూ. 859.02 లక్షలు మంజూరి చేశామని తెలిపారు. బ్యాంకింగ్ రంగములో నూతన టెక్నాలజీలను తీసుకరావడం జరిగినదని అందులో కొన్ని తిగిలీ సెంటర్లు, శీలి కోడ్ సౌండ్ బాక్స్ సౌఖర్యము, ఆర్ టి జిఎస్, నెఫ్ట్, ఐఎంపిఎస్ సౌఖర్యము ఖాతాదారులకు అందుబాటులోకి తేవడం జరిగినదని, త్వరలో మొబైల్ బ్యాంకింగ్ సేవలు తీసుక రానున్నట్లు తెలిపారు. చీఫ్ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ గోలనుకొండ రాంబాబు మాట్లడుతూ సొసైటి పరిదిలోని యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలతో పాటు త్వరలోనే ఉప్పల్ (పీర్జాది గూడ) వనస్థలిపురం లలో శాఖలు ఏర్పాటు చేస్తామన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ పోతంశెట్టి రవీందర్, డైరక్టర్లు గోలనుకొండ స్వప్న, దుసరి చంద్ర శేఖర్, దొంతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి , కరిపే నర్సింగ్ రావ్, బచ్చు శ్రీనివాస్, రేకల అంజయ్య, శ్రీద వెంకట సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో నిర్దేశించిన మెను పాటించాల్సిందే

భువనగిరి, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త:



ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం వసతి గృహాల్లో విద్యార్థులకు వంటలు వండించాల్సిందేనని షెడ్యూలు కులాల యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి శాఖ అధికారి జినుకల శ్యామ్ సుందర్ అన్నారు. కమిషనర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో తల్లిదండ్రులతో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశాల్లో తల్లిదండ్రులకు విద్యార్థుల విద్యా ప్రగతి, వసతి గృహాల్లో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలు విధానం గురించి వివరించారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటూ, ఉదయం వ్యాయామాలు చేస్తూ, నైతిక విలువలు పెంపొందించుకుని ఉన్నతశిఖరాలనుఅధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తరచూ ఇంటికి తీసుకెళ్లకుండా, కేవలం పండుగల సమయంలో మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సెలవుల్లో కూడా పిల్లలు చదువుపై దృష్టి పెట్టేలా చూడాలని, వారికి మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని తల్లిదండ్రులను కోరారు. మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది సమావేశాలకు హాజరై విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ చర్యల గురించి వివరించారు. ప్రతి వసతి గృహంలో పిల్లల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా వైద్యులు పరీక్షి స్తున్నారన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాలఅభివృద్ధి అధికారి జినుకల శ్యామ్ సుందర్ జిల్లాలోని కొలనుపాక బాలుర వసతి గృహం, యాదగిరిగుట్ట బాలికల వసతి గృహంలను సందర్శించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, ఆరోగ్య చర్యల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సమావేశాలను జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున నిర్వహించడం చారిత్రాత్మకమని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక సమగ్ర పునర్నిర్మాణ ప్రక్రియ ప్రారంభమైందని అధికారులు పేర్కొన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం భవిష్యత్తులో గొప్ప ఫలితాలను ఇస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అందించిన సూచనలు వసతి గృహాల నిర్వహణలో కొత్త మార్పులకు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వసతి గృహా సంక్షేమ అధికారులకు జిల్లా అధికారి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎఇ హబీబ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

దామరచర్ల మండల పరిధిలోని తిమ్మాపురం సబ్‌స్టేషన్‌కు ఈనెల 14న ఉదయం 11గంటలనుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ఎఇ అబ్దుల్లా హబీబ్ తెలిపారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ 33కెవి లైన్ షిఫ్టింగ్ పనిచేస్తున్నందున తిమ్మాపురం ఫీడర్, కల్లేపల్లి ఫీడర్, పడమటితండా, తిమ్మాపురం లిఫ్ట్ ఫీడర్ల కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ సరవరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మరమ్మతులపనులు ఉన్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## కామ్రేడ్ సుధాకర్ రెడ్డికి జోహార్లు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 13(ప్రభాత వార్త



చేరువుపల్లి మాజీ సర్పంచ్ కామ్రేడ్ గుర్రం సుధాకర్ రెడ్డి దశ దిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి పార్టీ, పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించారాని, అయన మృతి పార్టీకి తీరనిలోటని మాట్లాడారు. ఆయన వెంట సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ తదితరులున్నారు.

కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గాల ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి



రామన్నపేట సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త

క్షణికావేశాలతో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజీమార్గం ద్వారా కోర్టు పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ శిరీష అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి రత్నకుమారిలు సూచించారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ లో వారు పాల్గొని మాట్లాడారు. రామన్నపేట జ్యుడీషియల్ సంబంధించి రామన్నపేట ,వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు స్టేషన్ పరిధిలో 107 క్రిమినల్ కేసులు, 32 ప్రీ లిటికేషన్ కేసులు, నాలుగు భూ తగాదా కేసులు 348 ఇతర కేసులు పరిష్కరించుకున్నట్లు వారు తెలిపారు. లోకదాలత్ ద్వారా కక్షిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు, పలు పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోమారి ఆదిరెడ్డి మరణం బాధాకరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త:



భువనగిరి మున్సిపల్ పరిధిలోని హుస్సేనాబాద్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్, మాజీ పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్ రెడ్డి తండ్రి ఆదిరెడ్డి శనివారం మరణించడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆదిరెడ్డి భౌతిక దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు.

## స్నేహితుడి కి ఆర్థిక సాయం అందజేత

నాగారం సెప్టెంబర్ 14 ప్రభాత వార్త.



మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన షేక్ పక్కర్ అహ్మద్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయాల పాలు అయ్యారు ఈ సందర్భంగా 2000 2001 సంవత్సరంలో తనతో కలిసి పదవ తరగతి చదువుకున్న స్నేహితులు 46వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో జెట్టి వెంకన్న ఈదుల అరుణ్ దర్శనం రమేష్ సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్టులు డాక్టర్లే

మద్దిరాల; సెప్టెంబర్ 13: ప్రభాతవార్త:



ఫిజియోథెరపిస్టులు వారి పేర్ల ముందు డాక్టర్ అని రాసుకునే హక్కు ఉందని డి జి హెచ్ ఎస్ అధిపతి ప్రొఫెసర్ సునీత శర్మ విడుదల చేసిన లేఖ హర్షణీయం అని రాష్ట్ర ఫిజియోథెరపి సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ జి అర్జున్ యాదవ్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ లో ఫిజియోథెరపిస్టులు డాక్టర్ అని పెట్టుకోవడానికి అర్హులు కాదని ప్రకటన సవాల్ చేస్తూ ఈ నెల 10 న సునీత శర్మ విడుదల చేసిన జి ఓ లో ఫిజియోథెరపిస్టులు డాక్టర్లే అని నిర్ధారణ చేయడం హర్షణీయం అన్నారు . డాక్టర్ అర్జున్ యాదవ్ తో పాటు డాక్టర్ ఇమ్మడి రమేష్,డాక్టర్ శ్రీశాంతి ఉన్నట్లు తెలిపారు

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని విమర్శించడం సరికాదు

నూతనకల్... సెప్టెంబర్ 13 ప్రభాతవార్త..



మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జటంగి శ్రీశైలం అన్నారు శనివారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని పది సంవత్సరాలు సూర్యాపేట జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన జగదీశ్వర్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకొని అభివృద్ధి చేయాలని కోరారు

## పొద్దటినుండి యూరియా కోసం పడిగాపులు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 13:(ప్రభాత వార్త)



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి పిఏసిఎస్ ముందు రైతులు అనగా వృద్ధులు, పిల్లలు, వికలాంగులు సైతం తిండి తిప్పలు మాని ముసురు వానలో తడుస్తూ యూరియ కొరకు పడిగాపులు కాస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు యూరియ లోడ్ వస్తుందో అర్థం కాకా నానా అవస్థలు పడుతున్నారు. రైతుల బాధలు చూడలేక సామాన్య ప్రజానీకం రైతు పరపతి సంఘము చుట్టూ పక్కల జనాలు సైతం బాధ పడ్డారు. ఇప్పుయిటికైనా ప్రభుత్వం కనులు తెరిచి రైతంగాన్ని ఆదుకోవాలని ప్రజాసంఘాలు, రైతులు డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని ఉపసంహరించాలని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పైల్ల గణపతి రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో శనివారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రెండో మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వారసిబ్బందికి వేతనాలు చెల్లించాలి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదాలకు గురవుతున్న కార్మికులకు ప్రభుత్వము 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూకారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఆన్లైన్లో నమోదు గాని పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యము, మంచినీటి సరఫరా వీధిలైట్లు డంపింగ్ యార్డ్స్ హరితహారం పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ ధామాలు తదితర పనుల్లో వివిధ కేటగిరీల వారిగా పనులు చేస్తున్నావారికి గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి అంటు వ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు. 2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51నివిడుదల చేసిందని వేతనాలు 8,500 పెంచుతూనే పంచాయతీ కార్మికులు మెడకు ఉరితాడు బిగిస్తూ మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. మల్టీపర్పస్పని విధానమువచ్చాక పాత కేటగిరి రద్దు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్ష కార్యదర్శులు మంద యాదగిరి, పాశం బాలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడ్ శ్రీనివాస్, బండారు శ్రీరాములు, సిల్వర్ రమేష్, ధరావత్ గోవింద నాయక్, పొట్ట నరసమ్మ, శోభ, మంద అండాలు, గడ్డం కిష్టమ్మ, మంద ఎంకమ్మ చిన్న రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

*మేళ్ళచెరువు, ప్రభాతవార్త:*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలను శనివారం హుజూర్నగర్ సిఐ చందన్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా చదువుతో పాటు క్రీడల్లో శ్రద్ధ చూపాలని కోరారు. క్రీడలతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, క్రీడల్లో ఉన్నత స్థాయి ఎదిగినవారికి క్రీడా కోటాల్లో పలు ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పరమేష్, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నాగేశ్వరరావు, శెట్టి రామచంద్రరావుతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్, ఇంటర్నేషనల్లో యాదాద్రి ప్రతిభ చాటాలి

**.జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ.**

*వలిగొండ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:*

నేషనల్, ఇంటర్నేషనల్ లెవెల్ లో భువనగిరి యాదాద్రి జిల్లా ప్రతిభ చాటే విధంగా క్రీడాకారులు ఎదగాలని జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. శనివారం 69వ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ క్రీడోత్సవాలు మండలంలోని పులిగిల్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడల పేరడ్ పోలీస్ పేరెడ్ లా విద్యార్థులు ప్రదర్శించారు అలా సంతోషంగా ఉందని అన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిన దిగులు చెందవద్దని తిరిగి ప్రయత్నం చేయాలని సూచించారు. ఇంత ఎత్తుకు ఎదిగితే సంఘంలో అంత గౌరవం వస్తుందని, మీ అవసరం దేశానికి చాలా అవసరమని అందు తగ్గట్టుగా వివరించాలని సూచించారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సత్యనారి స్వశక్తి హరియాన్ అభియాన్ అనే కార్యక్రమాన్ని జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండడంతో ముఖ్యంగా విద్యార్థినిలు తమ తల్లులను, అక్కలను, మహిళా కుటుంబ సభ్యులను క్యాంపు ద్వారా మహిళల ఆరోగ్యం కోసం సద్వినియోగం చేసుకునే లా




అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగమే లక్ష యంగా చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ముఖ్యంగా విద్యార్థినిలు ఉద్యోగం సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడి కేసులు పరిష్కరించుకోవడమే రాజమార్గం

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*



:జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. భువనగిరిలోని జిల్లా కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులను, 22 కోట్ల రూపాయలకు సంబందించిన భూమి కొనుగోలు వివాదాన్ని ఇరు పక్షాలు లోక్ అదాలత్ లో సామరస్యపూరితంగా పరిష్కరించుక్నున్నదుకు ఇరువర్గాలను, న్యాయవాదులను అభినందించారు. కోర్టు ఆవరణలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటుచేసి తమ కేసులను పరిష్కరించుకోవటానికి వచ్చిన కక్షి దారులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వటానికి న్యాయ సహాయ న్యాయవాదులను, సిబ్బందిని కేటాయించారు. లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా , సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు , ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని, రాజీయే రాజ మార్గమని, జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటుచేయదమైనదని, కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని అభినందించారు. కార్యాక్రమములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వాతి, ప్రభుత్వ న్యాయవాదులు, ఎ పి పి ఒలు సౌజన్య, చంద్రశేఖర్, భువనగిరి న్యాయవాదుల సంఘం కార్యదర్శి బొల్లేపల్లి కుమార్, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు పిడుగు ఐలయ్య , ఇరానీ కిష్టయ్య, బొద్దు కిషన్, న్యాయ సహాయ న్యాయవాదులు, కక్షి దారులు, పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 2వేల 5 వందలు, క్రిమినల్ కేసులు, 14 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు, ఎస్.బి.ఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చెందిన 76 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 33వేల 596 కలిపి మొత్తం 36వేల 152 పరిష్కరించినట్లు తెలిపారు.

# వెంకీర్యాల, పడమటి సోమారం లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

*బీబీనగర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త*

:మండలంలోని వెంకిర్యాల, పడమటి సోమారం గ్రామాలలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. శనివారం శిబిరం నాలుగో రోజు కార్యక్రమం ఓటు హక్కు అవగాహన పై ప్రత్యేకంగా దృష్టి సారించింది. రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామస్థులలో ప్రజాస్వామ్యం ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష యంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రభావవంతమైన ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, ప్రజలను ఓటు విలువపై చైతన్యపరిచారు. అదనంగా, వాలంటీర్లు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి, సరైన నాయకులను ఎన్నుకోవడం వల్ల గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎన్. పవని, డా. కె. శ్రావంతి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, బాధ్యత గల నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటరికి ముఖ్యపాత్ర ఉందని చెప్పారు. అదనంగా, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు గ్రామంలోని దుర్గా ఆలయం వద్ద పరిశుభ్రత



కార్యక్రమాన్ని చేపట్టి, రాబోయే నవరాత్రి వేడుకలకు సిద్ధం చేశారు. ప్రజా ప్రదేశాలను కూడా శుభ్రపరిచి గ్రామానికి శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. శ్రీలత, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ప్రత్యేక శిబిరానికి అనుమతి ఇచ్చి నిధులు మంజూరు చేసినందుకు విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా. మద్దిలేటి పసుపులకు కృతజ్ఞతలు తెలిపారు.